తెలుగు దినపత్రిక

https://aksharagalam.com

# అక్షరగళం

ప్రతి అక్షరం ప్రజల కోసం

పేజీలు: 8 | వెల: 3 | సంపుటి:3 | సంచిక: 27

శనివారం 07, జూన్ 2025

॥ ఎడిటర్: దయాకర్ రెడ్డి ॥


## జీ7 సదస్సుకు భారత్‌కు ఆహ్వానం

**కెనడా ప్రధాని మార్క్ కార్నే మోడీకి ఫోన్**

**కలసి పనిచేద్దామని ఇరు దేశాల నేతలనిర్ణయం**



న్యూఢిల్లీ,జూన్ 6 (అక్షర గళం): జీ7 సదస్సుకు భారత్‌కు ఆహ్వానం అందింది. ఈ మేరకు ప్రధాని మోదీకి.. కెనడా ప్రధాని మార్క్ కార్నే ఫోన్ చేసి సదస్సులో పాల్గొనాలని ఆహ్వానించారు. ఈ విషయాన్ని మోదీ అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు. కార్నేతో ఫోన్‌లో మాట్లాడటం ఎంతో సంతోషాన్నిచ్చిందన్నారు. కెనడాలోని అల్బెర్టాలో ఈ నెల 15 నుంచి 17 వరకు జి7 సదస్సు జరుగనుంది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన ఆయన్ను అభినందించినట్లు ప్రధాని మోడీ తెలిపారు. భారత్, కెనడా శక్తిమంతమైన ప్రజాస్వామ్య దేశాలన్న మోదీ.. పరస్పర ఆసక్తులను గౌరవించుకుంటూ పని చేస్తామన్నారు. మార్క్ కార్నేతో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఎదురు చూస్తున్నట్లు చెప్పారు. 51వ జీ-7 సదస్సుకు కెనడా ఆతిథ్యమిస్తున్న సంగతి తెలిసిందే. జీ7 దేశాల్లో భారత్ లేకున్నప్పటికీ.. నిర్వహణ దేశాల ఆహ్వానం మేరకు మన ప్రధాని ఆ శిఖరాగ్ర సదస్సుల్లో పాల్గొంటున్నారు.

## కేటీఆర్‌కు సుప్రీంకోర్టు నోటీసులు


- రూ.25వేల కోట్ల అవినీతి ఆరోపణల కేసు
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌కు సుప్రీం నోటీసులు



న్యూఢిల్లీ,జూన్ 6(అక్షర గళం): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ చేసిన రూ.25వేల కోట్ల అవినీతి ఆరోపణల కేసులో సుప్రీం నోటీసులిచ్చింది. కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణ దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం సుప్రీంలో విచారణ జరిగింది. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ సతీశ్ చంద్రశర్మతో కూడిన ధర్మాసనం పిటిషన్‌ను విచారించింది. మూసీ ప్రక్షాళన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.25 వేల కోట్ల కుంభకోణానికి పాల్పడిందంటూ కేటీఆర్ గతంలో మిగతా..2లో

## ఆర్బీఐ సంచలన నిర్ణయం

- కీలక వడ్డీరేట్లు మరోమారు తగ్గింపు
- రెపోరేటును ఏకంగా 50 బేసిస్ పాయింట్ల మేర తగ్గింపు
- గృహ,వాహన రుణాలపై తగ్గనున్న వడ్డీలు..ఇఎంఐలు




ముంబై,జూన్6(అక్షర గళం): ఆర్బీఐ సంచలన నిర్ణయం తీసుకుంది. వరుసగా మూడోసారి వడ్డీరేట్లను తగ్గించింది. రెపోరేటును ఏకంగా 50 బేసిస్ పాయింట్ల మేర తగ్గించింది. దీనివల్ల రెపో రేటు 6 శాతం నుంచి 5.50 శాతానికి దిగొచ్చింది. ఆర్బీఐ తీసుకున్న నిర్ణయంతో గృహ రుణాల వడ్డీరేట్లు 7.5 శాతం తగ్గనున్నాయి. అలాగే బ్యాంకు ఈఎంఐలు తగ్గే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.దేశ ఆర్థిక వృద్ధిని పెంపొందించడం, ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడంలో భాగంగా ఈ నిర్ణయం మిగతా..2లో

## మావోయిస్ట్ మరో అగ్రనేత భాస్కర్ హతం

- ఛత్తీస్‌ఘడ్‌లో కొనసాగుతున్న ఎన్‌కౌంటర్లు
- మైలారపు ఆడెల్లు అలియాస్ భాస్కర్‌ది ఆదిలాబాద్




రాయ్‌పూర్,జూన్ 6(అక్షర గళం): ఛత్తీస్‌గఢ్‌లో వరుస ఎన్‌కౌంటర్లు ఆవోలను హతమారుస్తూనే ఉన్నాయి. ఇప్పటికే జరిగిన వరుస ఎన్‌కౌంటర్లతో మావోయిస్టు పార్టీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. తాజాగా రెండోరోజూ ఎన్‌కౌంటర్ జరిగింది. బీజాపూర్ జిల్లాలోని నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో శుక్రవారం భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో మరో కీలక నేత మైలారపు ఆడెల్లు అలియాస్ భాస్కర్ మృతిచెందారు. ఆడెల్లు స్వస్థలం ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం పొచ్చెర గ్రామం. భాస్కర్ కేంద్ర కమిటీతోపాటు రాష్ట్ర కమిటీకి కార్యదర్శిగా పని చేస్తున్నారు. అతి తక్కువ సమయంలోనే రాష్ట్ర కమిటీ స్థాయికి భాస్కర్ ఎదిగారు. తెలంగాణ, ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల రిక్రూట్‌మెంట్‌లో ఆయన కీలక పాత్ర పోషించారు. అతడి తలపై రూ.25లక్షల రివార్డు ఉంది. ఈ ఎన్‌కౌంటర్ జరిగిన ఘటనా స్థలంలో ఏకే 47తోపాటు పలు ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని మిగతా..2లో

## కాశ్మీర్‌లో మరో అద్భుతం ఆవిష్కరణ

# చీనాబ్ రైల్వే వంతెనకు ప్రధాని మోడీ పచ్చజెండా

- రైలు బోగీలో ప్రయాణించిన మోడీ తదితరులు
- ఈఫిల్ టవర్‌కన్నా ఎత్తయిన వంతెనగా ప్రసిద్ధి
- శ్రీనగర్-వైష్ణోదేవి మధ్య నేటి నుంచి రాకపోకలు





శ్రీనగర్,జూన్6 (అక్షర గళం): ప్రపంచంలోనే ఎత్తైన చినాబ్ రైల్వే వంతెనను ప్రధాని మోడీ అట్టహాసంగా ప్రారంభించారు. ఆపరేషన్ సిందూర్ తరవాత తొలిసారిగా ప్రధాని మోడీ కాశ్మీర్‌కు వెళ్లారు.శుక్రవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జమ్ము కశ్మీర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడ కేంద్రం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జి చీనాబ్ రైలు వంతెనను ప్రధాని ప్రారంభించారు. జెండా ఊపి రైల్వే వంతెనపై రాకపోకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రైల్వే బ్రిడ్జిపై పరుగులు తీసిన కోచ్‌లో ప్రధాని ప్రయాణించారు. ఆయన వెంట కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, కాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా కూడా ఉన్నారు. భారత దేశం మరో అద్భుత కట్టడానికి కేరాఫ్ అడ్రస్‌గా మారింది. చీనాబ్ నదిపై ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జి నిర్మాణం జరిగింది. చీనాబ్ రైల్వే బ్రిడ్జిగా పిలువబడుతున్న ఈ బ్రిడ్జి శుక్రవారం ఉదయం ప్రారంభం అయింది. భారత ప్రధాని నరేంద్ర మోదీ ఈ బ్రిడ్జిని ప్రారంభించారు. అనంతరం ఉదమ్‌పూర్.. శ్రీనగర్.. బారాముల్లా రైల్ లింక్ ప్రాజెక్టును జాతికి అంకితం చేశారు.. ఈ చినాబ్ రైల్వే వంతెన ఈఫిల్ టవర్ కంటే ఎత్తుగా ఉంటుంది. ప్రపంచంలోనే మిగతా..2లో





## ఆరు నూరైనా మూసీ నదిని

# ప్రక్షాళన చేస్తాం



- తిరుపతి తరహాలో యాదగిరిగుట్ట అభివృద్ధి
- జపాన్, సింగపూర్ సరసన రాష్ట్రాన్ని నిలబెడతా
- గంధమల్ల రిజర్వాయర్‌ను పూర్తి చేస్తాం
- రూ.1051.45 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

చౌటుప్పల్,జూన్ 6(అక్షర గళం): తిరుమల తిరుపతి తరహాలో యాదగిరిగుట్టను అభివృద్ధి చేస్తానని, ప్రజలు సహకరిస్తే తెలంగాణను 10 ఏళ్లలో వన్ ట్రిలియన్ ఎకానమీ కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దుతానని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు నియోజకవర్గం, తిరుమలాపురం గ్రామంలో సుమారు 1051.45 కోట్ల రూపాయల విలువచేసే పలు అభివృద్ధి పనులకు శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ తెలంగాణ పేద ప్రజలు దేశ పునర్నిర్మాణంలో భాగస్వాములు అయ్యేలా నిలబెడతానని, జపాన్, సింగపూర్ సరసన రాష్ట్రాన్ని నిలుపుతానని అన్నారు. దేశంలో వందేళ్లలో ఎవరు చేయని విధంగా మొదటిసారి కులగణను చేపట్టి రాష్ట్రంలో 56.36% బలహీన వర్గాలు ఉన్నారని లెక్కలు తీశామన్నారు. విద్యా, ఉద్యోగాలలో 42శాతం రిజర్వేషన్లను కల్పిస్తున్నామన్నారు. మహిళలను కోటీశ్వరులుగా చేయడంలో భాగంగా ఉచిత బస్సు సౌకర్యం కల్పించడమే కాకుండా, 600 బస్సులను స్వయం సహాయక మహిళా సంఘాలకు ఇచ్చి వారు వ్యాపార రంగంలో రాణించే విధంగా చేశామని, ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు, అమ్మ ఆదర్శ పాఠశాల పనులను, పాఠశాల యూనిఫామ్ కుట్టే బాధ్యతలను మహిళలకు మిగతా..2లో

# పాలమూరు అభివృద్ధే మా లక్ష్యం..

**పాలమూరు రంగారెడ్డిని పూర్తి చేసి, బీడు భూములను సస్యశ్యామలం చేస్తాం**

- టీఆర్ఎస్ పాలనలో నీళ్లు రాలేదు, నిధులు ఆవిరి అయ్యాయి
- గత పాలకులు దొంగల్లా అందిన కాడికి దోచుకున్నారు
- ప్రపంచంతో పోటీపడేలా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతాం
- దేవరకద్ర నియోజకవర్గం బహిరంగ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

దేవరకద్ర,జూన్ 6 (అక్షర గళం): వెనుకబడిన పాలమూరు జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని త్వరితగతిన పూర్తి చేస్తాం, అందుకు కావలసిన నిధులు సంపూర్ణంగా విడుదల చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.

శుక్రవారం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలో 12 విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన అనంతరం స్థానికంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఆర్ & ఆర్, భూ సేకరణకు సంబంధించిన నిధులు వెంటనే విడుదల చేస్తాం, నార్లాపూర్, ఏదుల రిజర్వాయర్ల మధ్య ఉన్న గ్యాప్ ను పూరించేందుకు అవసరమైన నిధులు విడుదల చేస్తాం. ఉద్దండపూర్ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీకి 70 కోట్లు కావాలి అంటే వాటిని వెంటనే విడుదల చేశాం.


భవిష్యత్తులో ఎన్ని నిధులు అవసరమైతే అన్ని నిధులు విడుదల చేసేందుకు ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.

గత పాలకులు మిగతా..2లో



## నీట్-2025 ఎంట్రన్స్ టెస్ట్ వాయిదా

- ఆగస్టు 3న నిర్వహించనున్న ఎన్‌బీఈ
- వాయిదాను అంగీకరించిన సుప్రీంకోర్టు




న్యూఢిల్లీ,జూన్6(అక్షర గళం): నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ నీట్ 2025 పరీక్షను వాయిదా వేయాలన్న నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ అభ్యర్థనకు దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఆమోదం తెలిపింది. జూన్ 15వ తేదీన జరగాల్సిన పరీక్షను ఆగస్టు 3వ తేదీన నిర్వహించేందుకు అనుమతి ఇచ్చింది. ఈ పిటిషన్ విచారణ సందర్భంగా న్యాయమూర్తి పీకే మిశ్రా నేతృత్వంలోని బెంచ్.. పరీక్ష మిగతా..2లో

## ఇక పట్టణాల్లోనూ ఇందిరమ్మ ఇండ్లు

- జీవనోపాధికి ఇబ్బంది లేకుండా పేదలు ఉన్న చోటే జి౦3 పద్దతిలో ఇండ్ల నిర్మాణం
- గిరిజనులకు ప్రత్యేకంగా 22 వేల ఇండ్లు
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్,జూన్ 6(అక్షర గళం): పేదవాడి సొంతింటి కల నెరవేర్చాలనే లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ గ్రామీణ ప్రాంతాలలోఒకకొలిక్కి తీసుకువచ్చిన నేపథ్యంలో పట్టణ ప్రాంతాలలో కూడా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై దృష్టి సారించామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, మిగతా..2లో



## బనకచర్లపై బిఆర్ఎస్ తరపున సుప్రీంలో కేసు వేస్తాం

- అబద్దాలతో కాలం గడుపుతున్న సిఎం, మంత్రులు
- ఎపి గోదావరి, కృష్ణాలు దోచుకుంటున్నా కళ్లు తెరవరా
- కేంద్రంతో పోరాటం చేయకుండా బిజెపి సైలెంట్ అయ్యింది
- ఉద్యోగులకు డిఎపై కేబినేట్‌లో ఇంతగా చర్చలా
- ప్రభుత్వం తీరుపై మండిపడ్డ హరీష్ రావు

సిద్దిపేట, జూన్ 6(అక్షర గళం): అబద్దాలకు బ్రాండ్ అంబాసిడర్ రేవంత్ రెడ్డి అనుకున్నం, కానీ ఆయన్ని మించి తాత అయ్యిండు ఉత్తమ్ కుమార్ రెడ్డి అని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. ఉత్తమ్ అబద్దాలు చూస్తే గోబెల్స్ అనేవాడు ఉంటే ఉరి పెట్టుకునేవాడు అని హరీశ్‌రావు అన్నారు. దుబ్బాకలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు బీజేపీ ఎంపీలపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

రాష్ట్ర ప్రభుత్వ కేబినెట్ సమావేశం నిరాశపరిచిందని మాజీ మంత్రి హరీష్ రావువ్యాఖ్యలు చేశారు. ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం మరిచిపోయిందన్నారు. గాలి మోటార్‌పై తిరుగుతూ గాలి మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఒక్క డీఏ ఇచ్చేందుకు ముచ్చటగా మూడు కమిటీలు వేశారని... దీనికి కేబినెట్‌లో అయిదు గంటల చర్చ చేశారని వ్యాఖ్యలు చేశారు. ఉద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం నిట్ట నిలువునా మిగతా..2లో

# కాళేశ్వరం రిపోర్ట్ త్వరగా బయట పెట్టాలి

- తాత్సారం చేస్తే వదిలే ప్రసక్తి లేదు
- కంఠంపై తుపాకి పెట్టినా నిజాలే చెబుతా
- తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టుకు మహారాష్ట్ర ఒప్పకోలే
- కేబినేట్ ఆమోదం తరవాత త్రీమెన్ కమిటీ వేశారు
- కాళేశ్వరం నిర్ణయం మొత్తం కెసిఆర్‌దే
- జస్టిస్ ఘోష్ కమిషన్ విచారణలో ఈటెల వెల్లడి



హైదరాబాద్, జూన్ 6(అక్షర గళం): కాళేశ్వరం రిపోర్ట్ త్వరగా బయట పెట్టాలని.. రిపోర్ట్ విషయంలో తాత్సారం చేస్తే వదిలే ప్రసక్తి లేదని బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. కాళేశ్వరం విచారణ అనంతరం ఎంపీ మీడియాతో మాట్లాడుతూ.. కంఠంపై తుపాకీ పెట్టినా ఈటెల నిజమే మాట్లాడుతారని స్పష్టం చేశారు. ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు డిజైన్లు, నిర్మాణంతో సంబంధం ఉందా అని కమిషన్ అడిగిందని.. తనకేం సంబంధం లేదని చెప్పానన్నారు. కాళేశ్వరం కార్పొరేషన్‌పై అధికారం ఉండేదా అని అడగ్గా.. తనకు ఎలాంటి అధికారం లేదని చెప్పినట్లు తెలిపారు. కాళేశ్వరం నిర్మాణం క్వాలిటీ గురించి ఇంజనీర్లు చూసుకోవాలని.. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హరీష్ నాయకత్వంలో కేబినెట్ సబ్ కమిటీ వేశారన్నారు. మంత్రివర్గ ఉపసంఘం, సీడబ్ల్యూసీ రిపోర్ట్ ఆర్థిక శాఖ ముందు పెట్టారని తెలిపారు. నిజాయితీగా మిగతా..2లో



తెలుగు దినపత్రిక https://aksharagalam.com

అక్షరగళం

ప్రతి అక్షరం ప్రజల కోసం

తెలంగాణ రౌండప్


## శ్రీశైలం యాదవ్ జన్మదిన వేడుకలు



**ఆమనగల్లు, జూన్ 06 (అక్షర గళం):** ఏబీవీపీ పూర్వపు విద్యార్థి సంఘం నాయకులు, బీజేపీ పార్టీ సీనియర్ నేత బైకని శ్రీశైలం యాదవ్ జన్మదిన వేడుకలు పట్టణ కేంద్రంలో వివిధ పార్టీల నాయకుల ఆధ్వర్యంలో పార్టీలకతీతంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలమాల శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీశైలం యాదవ్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తులో పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలలో జెనిగేల గిరి యాదవ్, సైదులు గౌడ్, నాగిళ్ల లక్ష్మణ్, గుజ్జరి గోపి, ప్రవీణ్, సుదర్శన్, అమర్, శివ, కార్తీక్, మహేష్, శివ, రమేష్, చిక్కి తదితరులు ఉన్నారు.



## బాధిత కుటుంబానికి అండగా పత్యనాయక్ ఫౌండేషన్

**ఆమనగల్లు, జూన్ 06 (అక్షర గళం):**

ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు వేములకుంట తండాకు చెందిన నేనావత్ చాంది ఇటీవలే ఆనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు పత్యనాయక్ సహకారంతో పత్యనాయక్ సేవా ఫౌండేషన్ ద్వారా బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. 50 కిలోల బియ్యం, వంట నూనె అందజేశారు. నేనావత్ గణేష్ నాయక్, గన్య నాయక్, రమేష్ నాయక్, మల్లేష్ నాయక్, ఈశ్వర్ నాయక్, మణిపాల్, శ్రీను, హరిలాల్, బిక్కు, పంతు, పవన్, శివ, లచ్చు, చందు తదితరులు ఉన్నారు.

## ఆర్మీ కాలేజ్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ ఆధ్వర్యంలో "ఉన్నత భారత్" కార్యక్రమం

**మేడ్చల్ ప్రతినిధి, జూన్ 06, (అక్షర గళం):**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జవహర్‌నగర్‌లోని ఆర్మీ కాలేజ్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ ఆధ్వర్యంలో "ఉన్నత భారత్" కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. జిల్లా వైద్య , ఆరోగ్యశాఖ అధికారి డా సి ఉమా గౌరీ ఆదేశాల మేరకు ఒకరోజు ఓరల్ / డెంటల్ హెల్త్




క్యాంప్‌ను నిర్వహించారు. ఈ శిబిరాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మల్కాజిగిరిలో డెంటల్ సర్జన్ డా. పి వినోద్ అధ్యక్షతన నిర్వహించగా డా. మృణాళిని నేతృత్వంలో ఆర్మీ డెంటల్ కాలేజ్ వైద్య నిపుణులు, ప్యారామెడికల్ బృందం కార్యక్రమాన్ని విజయవంతంగా నడిపారు. ఈ శిబిరంలో మొత్తం 110 మంది రోగులు దంత / మౌఖిక ఆరోగ్య సేవలను పొందారు. ప్రభుత్వ పథకాలను సాంకేతికంగా మెరుగుపరిచే లక్ష్యంతో పౌరుల మౌఖిక ఆరోగ్య అవసరాలను తీర్చే ఉద్దేశంతో ఒకరోజు ఓరల్ / డెంటల్ హెల్త్ క్యాంప్‌ను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి డివిజన్ ఉపజిల్లా వైద్య , ఆరోగ్యశాఖ అధికారి డా. శోభా , మల్కాజిగిరి పీహెచ్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## కల్వకుర్తి నియోజకవర్గంలో రేపు ఎమ్మెల్యే పర్యటన

**కల్వకుర్తి జూన్ 6 శుక్రవారం (అక్షర గలం):**

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శనివారం కల్వకుర్తి నియోజకవర్గం లో పర్యటిస్తున్నారని మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ తెలిపారు. ఉదయం 8:30 నిమిషాలకు కల్వకుర్తి



చేరుకొని బక్రీద్ పండుగ శుభాకాంక్షలు పళ్ళు ఈద్గాల వద్దకు వెళ్లి ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలుపుతారు. అనంతరం క్యాంప్ కార్యాలయంలో పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రతి ముస్లిం సోదరులు పాల్గొనాలని ఆయన అన్నారు.

## మహిళా భవనాన్ని పరిశీలించిన కార్పొరేటర్

**కుత్బుల్లాపూర్, జూన్ 06, (అక్షర గళం):** కుత్బుల్లాపూర్ సర్కిల్ రంగారెడ్డినగర్ డివిజన్ పరిధిలోని వెంకట్ రామ్ రెడ్డి నగర్ లో నూతనంగా నిర్మాణం పూర్తి చేసిన మహిళా భవనాన్ని శుక్రవారం స్థానిక కార్పొరేటర్ బి.విజయ్ శేఖర్ గౌడ్ సందర్శించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ఎమ్మెల్సీ శంబిపూర్



రాజు నిధులతో కాలనీలోని మహిళలకు ఉపయోగపడేలా పక్కా భవన నిర్మాణం చేపట్టామన్నారు. త్వరలోనే భవనాన్ని ప్రారంభించుకుని కాలనీలోని మహిళలకు అందుబాటులో తెస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వెంకట్ రామ్ రెడ్డి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సతీశ్ గట్టోజి, మాజీ అధ్యక్షుడు మొహమ్మద్ రషీద్, డివిజన్ ఇంచార్జ్ కార్తిక్ గౌడ్, నాయకులు జగదీష్, కాలనీ నాయకులు సంతోష్ గౌడ్, కనకరాజు, తేజ యాదవ్, సోమరాజు, స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాల్లో ఎంపీ మల్లు రవి మచ్చలేని నాయకుడు

**- మాజీ మండల అధ్యక్షుడు రాములు**

**- మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు**

**- ఎంపీ మల్లు రవిపై ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నాం**



**ఆమనగల్లు, జూన్ 06 (అక్షర గళం):**

నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లురవి పై సోషల్ మీడియాలో అదేవిధంగా గాంధీ భవన్‌లో పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు అలంపూర్ కాంగ్రెస్ నాయకులు చేసిన ఫిర్యాదును తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ మండల అధ్యక్షులు మండ్లి రాములు, మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. రాష్ట్ర రాజకీయాల్లో మల్లు రవి మచ్చలేని నాయకుడని, గత 34 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీనే నమ్ముకొని పదవులు లేకున్నా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో పార్టీని ముందుకు నడిపించారన్నారు. ఎంపీ మల్లు రవి గురించి పూర్తిగా తెలుసుకొని తర్వాతనే ఆరోపణలు చేయాలని, అదేవిధంగా 10% కమిషన్ తీసుకొని కార్యకర్తలను పట్టించుకోవడం లేదని ఆరోపణలు చేస్తున్న వ్యక్తులు ఏదైనా రుజువు ఉంటే చూపించాలని డిమాండ్ చేశారు. ఎంపీ మల్లు రవి ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదని, రుజువు చేస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని ఆయన స్పష్టం చేశారని గుర్తు చేశారు. కొందరు రాష్ట్ర నాయకులు ఓర్వలేక చేసిన ఆరోపణలను నిజం లేదని తెలియజేశారు. సమావేశంలో జిల్లా ఎస్సీ సెల్ నాయకులు పులికంటి మైసయ్య, మైనార్టీ నాయకులు ఖాదర్ ఖాదర్, గిరిజన, నాయకులు శ్రీను నాయక్, పూసలి వెంకటేష్, లక్ష్మణ్ నాయక్, కొప్పు రాఘవేందర్ తదితరులున్నారు.

## వంశీచంద్ రెడ్డి దంపతుల పెళ్లిరోజు వేడుకలు



**ఆమనగల్లు, జూన్ 06 (అక్షర గళం) :**

సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు, ఏఐసీసీ కార్యదర్శి, డిలిమిటేషన్ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్ రెడ్డి దంపతుల పెళ్లిరోజు వేడుకలు శుక్రవారం పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచి పెట్టారు. వంశీచంద్ రెడ్డి దంపతులకు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నర్సింహ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రమణ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తెల్గమల్ల జగన్, పట్టణ అధ్యక్షుడు వస్పుల మానయ్య, ఆదివాసి రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు కృష్ణ నాయక్, మాజీ సర్పంచ్లు ఎగిరిశెట్టి గోదాదేవి సత్యం, బలరాం, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సురేష్, బాబా, అబ్దుల్ అలీమ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, అబ్దుల్ ఖాదర్, రహీం, కరీం, ఎన్ఎస్ఈయూఐ రాష్ట్ర కార్యదర్శి ఎండి ఫరీద్, దేవరశెట్టి మహేష్, నాజర్, నర్సింహ, సుదర్శన్, బద్ది వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.






## రెవెన్యూ సదస్సులను రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**- మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతం**

**మేడ్చల్ ప్రతినిధి, జూన్ 06, (అక్షర గళం):**

భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతం అన్నారు. భూ భారతి రెవెన్యూ సదస్సులో భాగంగా శుక్రవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మూడుచింతలపల్లి మండలం జగన్ గూడ గ్రామంలో నిర్వహించిన సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టరు రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకునేందుకు వచ్చిన వారి దరఖాస్తులను కలెక్టరు నేరుగా పరిశీలించి వివరంగా వారికి సమాధానాలు ఇచ్చారు. భూ భారతి చట్టంపై అవగాహన కల్పించి, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. సదస్సు నిర్వహణ కోసం చేసిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. రైతులు అందించిన దరఖాస్తులను, సిబ్బంది పనితీరును పరిశీలన జరిపి, అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మా లో దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు. ధరణిలో పెండింగ్ ఉన్నవా, లేవా అని ముందుగా అడిగి తెలుసుకుని, ధరణిలో పెండింగ్ లో ఉంటే ధరణి లో ఉన్న నంబరు ఆ దరఖాస్తు పై వేసి ఆన్ లైన్ లోనే వాటిని పరిష్కరించాలన్నారు. దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ, సత్వర పరిష్కారానికి అనువుగా ఉన్న వాటిని తహసీల్దార్ దృష్టికి తెచ్చి అప్పటికప్పుడే పరిష్కారం జరిగేలా చూడాలన్నారు. కలెక్టర్ హితవు పలికారు. అనంతరం నర్సంపల్లిలో నిర్వహిస్తున్నరెవెన్యూ సదస్సును కూడా పరిశీలించి కలెక్టరు సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు అందించారు.

ఈ సదస్సులో కీసర ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి, జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ నర్సింహాలు ఎంఆర్ఓ నర్సింహారెడ్డి, రెవెన్యూ సిబ్బంది, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## భూ భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చే అర్జీదారులతో సౌమ్యంగా వ్యవహరించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి**

**మేడ్చల్ ప్రతినిధి, జూన్ 06, (అక్షర గళం):**

భూ భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చే ఆర్జీదారులతో సౌమ్యంగా వ్యవహరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి అన్నారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో భాగంగా శుక్రవారం దుండిగల్ మండలంలోని మల్లంపేట గ్రామంలో నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సును మల్కాజి గిరి ఆర్డిఓ శ్యాంప్రకాష్‌తో కలిసి అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆర్జీలను నిర్ధేశిత కోడ్‌లలో నమోదు చేయాలని, రైతులకు సంబందిత డాక్యూ మెంట్లను జతచేయాలని తెలియజేయాలని అవసరమైన సలహాలు, సూచనలను అందించాలన్నారు. రైతుల సమస్యల పరిష్కారంలో ఎలాంటి అలస్యం చేయకుండా వెంటనే పరిష్కరించి రైతులకు ప్రభుత్వంపై భరోసా కల్పించాలన్నారు. భూ భారతి రెవెన్యూ సదస్సుల




నిర్వహణ ప్రాముఖ్యత గురించి రైతులకు వివరించా లన్నారు. సదస్సులో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైతే క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించి, సమస్యలను పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు ఆయన సూచించారు. ఈ సదస్సుల ద్వారా రెవెన్యూ రికార్డ్‌లను సక్రమంగా నిర్వహించుటకు అవకాశం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులు ఏవిధంగా ఏర్పాటు చేసి నిర్వహిస్తున్నారని రెవెన్యూ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

భూ భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చే ఆర్జీదారులతో సౌమ్యంగా వ్యవహరించాలన్నారు. ఎక్కడైనా ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురి అయినట్లు దృష్టికి వస్తే తగిన చర్యలు తీసుకోని, ప్రభుత్వ భూముల పరిరక్షణకై పాటుపడాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ అధికారులకు స్పష్టం చేశారు.

ఆర్జీలు సమర్పించిన ప్రతి దరఖాస్తుదారునికి రశీదులు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ తహాసీల్దారు, రెవెన్యూ సిబ్బంది, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీశ్రీశ్రీ బంగారు మైసమ్మ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

**కుత్బుల్లాపూర్, జూన్ 06, (అక్షర గళం):** సూరారం డివిజన్ సూరారం గ్రామంఅయ్యప్ప కాలనీలో నూతనంగా నిర్మించిన బంగారు మైసమ్మ దేవాలయంలో శుక్రవారం శ్రీశ్రీశ్రీ బంగారు మైసమ్మ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొలిచిన వారి కొంగు బంగారంగా "బంగారు మైసమ్మ" ప్రజలను అనుగ్రహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, హేమలత సురేష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, అయ్యప్ప కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా రెడ్డి, ఉపాధ్యక్షులు శివ కుమార్, కాలనీవాసులు శ్రీనివాస్ రెడ్డి, హనుమంత్ రావు, కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విజయ దుర్గా దేవి సమేత బంగారు మైసమ్మ దేవాలయ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**కుత్బుల్లాపూర్, జూన్ 06, (అక్షర గళం):**

కుత్బుల్లాపూర్ సర్కిల్ సుభాష్ నగర్ డివిజన్ పరిధి సూరారం కాలనీ లోని శ్రీ విజయ దుర్గాదేవి సమేత బంగారు మైసమ్మ ఆలయ ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వార్షిక బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ హాజరై ఆవిష్కరించారు. ఈ



సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సుభాష్ నగర్ డివిజన్ పరిధి సూరారం కాలనీలోని శ్రీ విజయ దుర్గాదేవి సమేత బంగారు మైసమ్మ దేవాలయం ఆధ్వర్యంలో ఈ నెల 18వ తేదీ నుంచి 22వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతాయని తెలిపారు.

అనంతరం బ్రహ్మోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే ని అహ్వానిస్తూ ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు వెంకటస్వామి, సెక్రెటరీ యాదగిరి, సభ్యులు శ్రీనివాస్, సత్యనారాయణ, శివ, బాలస్వామి, దొరబాబు, కుమార్, సూరి, వినోద్, మహేష్, శేఖర్, ప్రేమ్ కుమార్, దేముడు, రాము, జ్ఞానేశ్వర్, శోభన్, రవీందర్, రవి, రాము మేస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ పోచమ్మ తల్లి దేవాలయ ద్వితీయ వార్షికోత్సవం

**కుత్బుల్లాపూర్, జూన్ 06, (అక్షర గళం):** చింతల్ డివిజన్ పరిధిలోని భగత్ సింగ్ నగర్ లోని శ్రీ పోచమ్మ తల్లి దేవాలయ ద్వితీయ వార్షికోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రంగారెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ బి.విజయ్ శేఖర్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై పోచమ్మ తల్లి



ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థాన కమిటీ వారు ఏర్పాటు చేసిన అన్న సంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జగదీశ్వర్, నందనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కార్తిక్ గౌడ్, తేజయాదవ్, దేవస్థాన కమిటీ సభ్యులు , భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సూరారంలో "హోటల్ తులిప్స్ గ్రాండ్ ప్రారంభం

**కుత్బుల్లాపూర్,జూన్ 06, (అక్షర గళం):**

సూరారం ప్రధాన రహదారిలోని మల్లారెడ్డి హాస్పిటల్ ప్రక్కన శుక్రవారం నూతనంగా ఏర్పాటుచేసిన "హోటల్ ఫిలిప్స్ గ్రాండ్" ప్రారంభోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై "హోటల్ తులిప్స గ్రాండ్" ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవారంగంలో వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న వ్యాపారాలలో హోటల్ రంగం ఒకటని అన్నారు. ఇప్పటికే అనేక శాఖలను ఏర్పాటుచేసి ప్రజలలో మంచి పేరును సంపాదించిన హోటల్ తులిప్స్ గ్రాండ్ సూరారం శాఖ



మరింత దినదినాభివృద్ధి చెందాలన్నారు. రెస్టారెంట్ తో పాటు, బ్యాంకెట్ హాల్ లను ఏర్పాటు చేయడం ద్వారా శుభకార్యాలు నిర్వహించుకునే వారికి హోటల్ తులిప్స్ గ్రాండ్ అనువుగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, విజయ్ శేఖర్ గౌడ్, హేమలత సురేష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, రాజ్ కుమార్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అభిమానానికి మించిన హోదా లేదు

**- జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి**

**ఆమనగల్లు, జూన్ 06 (అక్షర గళం):**

అభిమానాన్ని మించిన హోదా లేదని, జీవితపు చివరి అంకం వరకు ప్రజలకు సేవలందిస్తానని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి అన్నారు. తన






జన్మదిన వేడుకలను శుక్రవారం బిజెపి పార్టీ నాయకులు పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప కొండ నుంచి బస్టాండ్ వరకు భారీ ర్యాలీ చేపట్టి, అభిమానులు భారీ క్రేన్ సహాయంతో ఆచారికి గజమాలతో సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి. దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుతో ముందుకు సాగుతోందన్నారు. దేశ రక్షణ బిజెపితోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కండే హరి ప్రసాద్, బిజెపి పార్టీ మున్సిపల్ అధ్యక్షులు కర్నాటి విక్రమ్ రెడ్డి, మండల అధ్యక్షులు కేకే శ్రీను, నాగర్ కర్నూల్ జిల్లా కౌన్సిల్ నెంబర్ చెక్కల లక్ష్మణ్, కల్వకుర్తి అసెంబ్లీ కో కన్వీనర్ గోరటి నర్సింహా, రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు ఝాన్సీ శేఖర్, మాజీ చైర్మన్ రాంపాల్ నాయక్, మాజీ కౌన్సిలర్స్ చెన్నకేశవులు, కృష్ణ నాయక్, పాషా, మేడిశెట్టి శ్రీధర్, నాగర్ కర్నూల్ పార్లమెంట్ బీజేవైఎం కో కన్వీనర్ రవి రాథోడ్, ఆమనగల్ మండలం బీజేవైఎం పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్, ఇమ్మిడి మహేష్, కల్వకుర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ పద్మ ప్రశాంత్, మున్సిపాలిటీ బీజేవైఎం అధ్యక్షుడు నాగిళ్ల సందీప్, సీనియర్ నాయకులు వెంకటయ్య, జానయ్య, విష్ణుచారి, రేవల్లి రాజు, రేవల్లి కృష్ణ, బైకాని శ్రీను, సక్రు నాయక్, బాలు నాయక్, నాగార్జున రెడ్డి, భగవాన్ రెడ్డి, ఎర్రవొళ్ళు మహేష్, పాతకోట శ్రీశైలం, శ్రీను, టిల్లు యాదవ్, శివరాం నాయక్, నరేందర్ రాథోడ్, జై రామ్, నరేష్ నాయక్, నందు రాథోడ్, సురేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తన లక్ష్యం

**బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

**కుత్బుల్లాపూర్, జూన్ 06, (అక్షర గళం):** ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తన లక్ష్యమని బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. జీడిమెట్ల డివిజన్ రుక్మిణీ ఎస్టేట్స్ నందు సుమారు రూ.41.50 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డును బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని అన్ని ప్రాంతాలలో ప్రాధాన్యత క్రమంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రా రెడ్డి, రుక్మిణి ఎస్టేట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శేఖర్, కాలనీ వాసులు నర్సింహులు, శంకర్ రెడ్డి, శివ కుమార్, స్వామి, నవీన్, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పెద్ది మల్లేశం, కోశాధికారి మురళీ గౌడ్,



బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుంట సిద్దిరాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, ఎల్లా గౌడ్, యేసు, ఆటో బలరాం, నదీమ్ రాయ్, కుంట వేణు, నారాయణ, కాలే గణేష్, శ్రీకాంత్, విజయ్ హరీష్, బాల మల్లేష్, మహిళా నాయకురాలు అరుణా రెడ్డి, ఇందిరా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జై వాసవి కన్యకా పరమేశ్వరి మాతకు జేజేలు

**విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అభినందనీయం**

**వాసవి దేవాలయ చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు**

**కల్వకుర్తి జూన్ 6 శుక్రవారం (అక్షర గలం):** కల్వకుర్తి పట్టణంలోని కన్యకాపరమేశ్వరి దేవాలయం లో శుక్రవారం ఆర్యవైశ్య మహాసభ మహిళ సంఘం, యువజన సంఘం ఆధ్వర్యంలో పదవతరగతి, ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం మంచి ప్రతిభ కనబరిచిన 10 మంది పదవతరగతి,10మంది ఇంటర్మీడియట్ ద్వితీయ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలను అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు మాట్లాడుతూ ఆర్యవైశ్య మహాసభ మహిళ



సంఘం, యువజన విభాగం విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందించడం అభినందనీయం అని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. మహాసభ పట్టణ అధ్యక్షుడు వాస శేఖర్ మాట్లాడుతూ భవిష్యత్ లో మరింత మందికి ఇచ్చేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ మహిళ సంఘం అధ్యక్షురాలు గోవిందు మౌనిక,



యువజన విభాగం అధ్యక్షుడు సంబు తరుణ్, ఆర్గనైజింగ్ కార్యదర్శిలు కోందురు కృష్ణయ్య, గార్లపాటి శ్రీనివాసులు, అధనపు ప్రధాన కార్యదర్శి దొంతు శ్రీనివాసులు, మండలం, పట్టణం కోశాధికారి లు ఆకుతోట రవి, జూలూరి వీరష్, మహిళా ప్రధాన కార్యదర్శి రాణి, యువజన సంఘం ప్రధాన కార్యదర్శి గిరిబాబు, కోశాధికారి గుండల రేవంత్, నితిన్, సంఘం నాయకులు గుండ కృష్ణయ్య,జూలూరి ప్రకాష్, శోభన్ బాబు, మహిళా సంఘం సభ్యులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ విజయవంతం చేయాలి

**- సివిల్ జడ్జి కాటం స్వరూప**

**ఆమనగల్లు, జూన్ 06 (అక్షర గళం):**

జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని ఆమనగల్లు సివిల్ జడ్జి కాటం స్వరూప అన్నారు. శుక్రవారం ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని జూనియర్ సివిల్ జడ్జి, జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ఈ నెల 14వ తేదిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. పలురకాల పాత కేసులను పరిష్కరించుకొనేందుకు ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు వివిధ ఘర్షణల్లో కేసులు నమోదు చేసుకున్నవి, ఇంతవరకు పరిష్కారం కాని ఇతర కేసులను సైతం రాజీ చేసుకునేందుకు ఇదో మంచి అవకాశమన్నారు. ఎవరూ ప్రతీకారాలకు పోకుండా సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని



సూచించారు. స్నేహభావంతో మెలగడానికి ఈ అదాలత్ ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ లోకదాలత్ లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశం ఉందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సీఐలు జానకి రామ్ రెడ్డి, ఎక్సైజ్ సీఐ బద్యనాథ్ చౌహాన్, ఎస్సైలు వెంకటేష్, శ్రీకాంత్ మరియు కోర్టు సిబ్బంది కోర్టు కానిస్టేబుల్ తదితరులున్నారు.

# తడి పొడి చెత్తలను వేరు చేయాల్సిందే

**కల్వకుర్తి జూన్ 6 శుక్రవారం (అక్షర గలం):**

ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా ఈరోజు కల్వకుర్తి పట్టణంలో జరుగుతున్న కార్యక్రమాలను అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ సాయి గారు మరియు పుర కమిషనర్ శ్రీ మహమూద్ షేక్ పరిశీలించడం జరిగింది.





ఇట్టి కార్యక్రమంలో భాగంగా వార్డులలో తిరుగుతూ పట్టణ ప్రజలకు తడి పొడి చెత్త లను వేరుచేసి ప్రతిరోజు ఇంటింటికి వచ్చే పురపాలక సంఘం ఆటోకు అందజేయాలని అవగాహన కల్పించడం మరియు పాంప్లెట్స్ పంచడం ఆటో ద్వారా మైక్ అనౌన్స్మెంట్ చేయించడం జరిగింది. అదేవిధంగా




మహిళా సంఘాల గ్రూపులకు ప్రతిరోజు పట్టణంలో తిరుగుతూ ప్రతి ఒక్కరికి తడి పొడి చెత్త లను వేరుచేసి పురపాలక సంఘం ఆటోలకు ఇచ్చే విధంగా అవగాహన కల్పించాలని సూచనలు చేయడం జరిగింది. అదేవిధంగా పురపాలక సంఘ DRCC సెంటర్ను సందర్శించడం, పార్కులను సందర్శించడం జరిగింది. మరియు కురుమిద్ద రోడ్డులో నిర్మాణం జరుగుతున్న అనిమల్ బర్త్ కేర్ సెంటర్ (ABC సెంటర్)ను పరిశీలించి తగు సూచనలు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వార్డు ఆఫీసర్లు మహిళా సంఘాల పుర సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## జీపీఓలకు నియామక పత్రాలు ఇచ్చి..
# విధుల్లో చేరేలా చూడండి

- రెవెన్యూ మంత్రిని కోరిన రెవెన్యూ సంఘాల నేతలు
- వారంలోపే ప్రక్రియ పూర్తి చేస్తామని మంత్రి హామీ



హైదరాబాద్: గ్రామ పరిపాలన అధికారుల (జీపీఓ)లకు తక్షణమే నియామక పత్రాలను అందచేసి విధుల్లో చేరేలా చూడాలని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్, డిప్యూటీ కలెక్టర్ల సంఘం అధ్యక్షులు వి.లచ్చిరెడ్డి పేర్కొన్నారు. రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని శుక్రవారం డిప్యూటీ కలెక్టర్ల సంఘం అధ్యక్ష కార్యదర్శులు వి.లచ్చిరెడ్డి, కె.రామకృష్ణ, తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు ఎస్.రాములు, రమేష్ పాక, తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షకార్యదర్శులు బాణాల రాంరెడ్డి, వి.భిక్షం, టిజీటీఏ సెక్రటరీ జనరల్ పూల్ సింగ్ చౌహాన్, మహిళా అధ్యక్షురాలు ఎం.రాధ, టీజీఆర్ఎస్ఏ మహిళా అధ్యక్షురాలు సుజాత చౌహాన్ కలిశారు.

రాష్ట్రంలో 3,3500 మంది జీపీఓలు నియామక పత్రాల కోసం ఎదురు చూస్తున్నారని ఈ సందర్భంగా లచ్చిరెడ్డి మంత్రి శ్రీనివాస్ రెడ్డికి వివరించారు. వీరికి తక్షణమే నియామక పత్రాలను అందజేసి విధుల్లో చేరేలా చూడాలని కోరారు. జీపీఓల రాకతో రాష్ట్రంలోని గ్రామాల్లో రెవెన్యూ సేవలు అందించే అవకాశం ఉంటుందన్నారు.

జీపీఓల విషయంపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సానుకూలంగా స్పందించారు. వారం రోజుల లోపే ప్రక్రియను పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.

## రేవంత్ రెడ్డి బక్రీద్ శుభాకాంక్షలు



హైదరాబాద్ త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ (ఈద్ ఉల్ అజ్) పండుగ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇస్లాం ప్రవక్తల్లో ఒకరైన ఇబ్రహీం అస్సలామ్, అల్లాహ్ ఆజ్ఞను శిరసావహించి తన కుమారుడిని సైతం బలి ఇచ్చేందుకు సిద్ధం కావడాన్ని స్మరిస్తూ ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలు ఈ పండుగ జరుపుకుంటున్నారని గుర్తు చేశారు.

ప్రవక్తల అచంచలమైన దైవభక్తి, త్యాగ నిరతికి బక్రీద్ పండుగ అద్దం పడుతుందన్నారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భయపడకుండా, దేవుని పై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలని బక్రీద్ పండుగ మానవాళికి గొప్ప సందేశాన్ని ఇస్తుందన్నారు. తమకు ఉన్న దాంట్లో నుంచే ఇతరులకు పంచిపెట్టడాన్ని మించిన దాతృత్వం మరొకటి లేదనే స్ఫూర్తిని చాటిచెపుతోందని సీఎం అభిప్రాయపడ్డారు.

# ఉద్యోగులకు బాసటగా ప్రజా ప్రభుత్వం

- దీర్ఘకాలంగా పెండింగ్ సమస్యలకు మోక్షం
- రెండు డీఏల చెల్లింపుకు అంగీకారంతో ఊరట
- ఆరోగ్య పథకం అమలుకు ట్రస్ట్ ఏర్పాటుతో లాభం
- త్రిసభ్య కమిటీ దృష్టికి వచ్చిన ఇతర అంశాలను సైతం పరిశీలించాలి
- ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి
- మంత్రి పొంగులేటిని కలిసిన రెవెన్యూ ఉద్యోగులు
- కాబినేట్ నిర్ణయాల పట్ల సీఎం, ఇతర మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు
- మీడియా సమావేశంలో ఉద్యోగుల జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి



హైదరాబాద్: రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఉద్యోగులకు బాసటగా నిలుస్తుందని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి పేర్కొన్నారు. ఉద్యోగుల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం చేయూతగా నిలుస్తుందన్నారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తుందన్నారు.

రాష్ట్ర కాబినేట్ ఉద్యోగుల విషయంలో గురువారం తీసుకున్న నిర్ణయాల పట్ల హర్షం వ్యక్తం చేశారు. రెండు డీఏల చెల్లింపు, ఆరోగ్య పథకం అమలుకు ట్రస్ట్ ఏర్పాటు, పెండింగ్ బిల్లుల చెల్లింపుకు ప్రతి నెల రూ.700 కోట్ల విడుదల, ఎన్నికల సమయంలో జరిగిన బదిలీ అయిన ఉద్యోగులు సొంత జిల్లాలకు తిరిగి వెళ్లెలా, తదితర అంశాలపై తీసుకున్న నిర్ణయాల పట్ల సీఎం రేవంత్‌రెడ్డికి, మంత్రులకు, ప్రభుత్వ పెద్దలకు ధన్యవాదాలను తెలిపారు.

నాంపల్లి సీసీఎల్ఏ కార్యాలయం ప్రాంగణంలోని డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ కార్యాలయం శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి, జేఏసీ నాయకులు మాట్లాడారు. రాష్ట్రంలో ఫ్రెండ్లీ ప్రభుత్వం నడుస్తుందన్నారు. దీంతోనే ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలపై ముగ్గురు ఐఏఎస్ అధికారులతో చైర్మన్‌గా నవీన్‌మిట్టల్ సారథ్యంలో త్రి సభ్య కమిటీని ఏర్పాటు చేసి రాష్ట్రంలోని అన్ని ఉద్యోగ సంఘాలతో చర్చలు జరుపడమే కాకుండా వినతులను తీసుకుందన్నారు. తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశంలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు, కాంటిజెంట్ ఉద్యోగులు మరియు పెన్షనర్ల సమస్యలను పరిగణలోకి తీసుకుని ఆమోదించిన తీర్మానాలను మూడు విభాగాలుగా చేసి అత్యవసర, ఆర్థికేతర, ఆర్థిక సమస్యలు అధికారులకు వివరించడం జరిగిందన్నారు.

ఉద్యోగులందరికీ నగదు రహిత వైద్యం అందించాలని, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని, నూతన పెన్షన్ విధానం (CPS) రద్దు చేసి, పాత పెన్షన్ (OPS) పునరిద్ధంచాలని, పొరుగు సేవల ఉద్యోగుల కొరకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, 317 GO ద్వారా మరి కొన్ని రకాల బదిలీలకు అవకాశం కల్పించాలని కోరామన్నారు. ఇదే కాకుండా ప్రభుత్వ ఖజానా పై తక్షణ భారం పడని 24 అంశాలను తొలుత పరిష్కరించి, ఆ తర్వాత మిగిలిన 14 పైగా ఆర్థిక భారం పడే అంశాలను దశల వారీగా పరిష్కరించాలని కోరడం జరిగిందన్నారు.

రూ.10 లక్షల లోపు బిల్లులను ఈ-కుబేర్ ద్వారా క్లియరెన్స్ చేయాలని కోరామన్నారు. దీనికి ప్రభుత్వం ప్రతి నెలలో రూ.700 కోట్లు క్లియర్ చేసేందుకు అంగీకారం తెలిపిందన్నారు. ఇది ప్రతి ఉద్యోగికి ఎంతో లాభమన్నారు. ఉద్యోగుల ఆరోగ్య పథకం (EHS) ద్వారా క్యాష్‌లెస్ వైద్య చికిత్స అందించేందుకు అత్యుత్తమ ఆరోగ్య పథకం కోసం ట్రస్ట్‌ను ఏర్పాటు చేయనుందన్నారు. ఈ ట్రస్ట్‌లో ఉన్నతాధికారులు, ఉద్యోగులే సభ్యులుగా ఉండే విధంగా రూపొందించడంతో ఇబ్బందులు తలెత్తవన్నారు.

సాధారణ బదిలీలు, మరియు సాధారణ ఎన్నికల సమయంలో బదిలీ అయిన అధికారులను పూర్వ జిల్లాలకు బదిలీ చేయాలని కోరామన్నారు. దీనిపై కూడా కాబినేట్ సానుకూలంగా స్పందించడంతో చాలా మంది ఉద్యోగులకు లాభం జరుగుతుందన్నారు.

మరో కొన్ని అంశాలను కూడా ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లామన్నారు. వాటిని కూడా త్వరలోనే పరిష్కరిస్తారని ఆశిస్తున్నామన్నారు. వాటిలో ప్రధానంగా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు, సీపీఎస్ (కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్) రద్దు చేసి, ఓపీఎస్ (ఓల్డ్ పెన్షన్ స్కీమ్) పునరుద్ధరణ చేయాలన్నారు.

జీ.ఓ. 317 ప్రకారం, అంతరజిల్లా దంపతుల కేసులను భవిష్యత్తులో ఖాళీల్లో పరిగణనలోకి తీసుకోవాలన్నారు. అలాగే సీనియారిటీ ఆధారంగా ఇతర జోన్లు/జిల్లాలకు బదిలీ అయిన ఉద్యోగులను, వారు ముందుగా పనిచేసిన ప్రాంతాలలో భవిష్యత్‌లో వచ్చే ఖాళీల్లో తిరిగి తీసుకోవాలని కోరారు.

### మంత్రి పొంగులేటికి ధన్యవాదాలు..

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని సైతం రెవెన్యూ ఉద్యోగ సంఘాల నాయకులు కలిసి క్యాబినేట్ నిర్ణయం పట్ల ధన్యవాదాలు తెలిపారు. మిగిలిన రెవెన్యూ ఉద్యోగుల సమస్యలను కూడా పరిష్కరించేలా చొరవ చూపాలని కోరారు.

# కాంగ్రెస్ అంటేనే ఫేక్, ఫాల్స్, ఫ్రాడ్, ఫ్లాప్

- ఎక్కడ చూసినా నకిలీ సర్టిఫికెట్ల దందా
- జీహెచ్ ఎంసీ నకిలీ బర్త్, డెత్ సర్టిఫికెట్ల వ్యవహారం సర్కారు అవినీతికి నిదర్శనం
- తెలంగాణ రాష్ట్రం లో పర్సెంటేజీల రాజ్యం నడుస్తోంది
- కాంగ్రెస్ నేతలు బిల్లులు ఇప్పించి 20శాతం కమీషన్ కొట్టేస్తున్నారు
- సీఎం రేవంత్ పాలన గాలికొదిలేశారు
- గల్లీలో వట్టి మాటలు చెబుతూ ఢిల్లీకి డబ్బు మూటలు మోస్తున్నారు
- ఇందిరమ్మ రాజ్యమంటే, ప్రజాపాలనంటే ఇదేనా?
- బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ధ్వజం

హైదరాబాద్: కాంగ్రెస్ అంటేనే ఫేక్, ఫాల్స్, ఫ్రాడ్, ఫ్లాప్ అని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఫేక్, వాటి అమలు ఫాల్స్,

అరకొర పథకాల అమలు పెద్ద ఫ్రాడ్, పాలనలో అట్టర్ ఫ్లాఫ్ అని ఆయన శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో మండిపడ్డారు.

ఎక్కడ చూసినా నకిలీ సర్టిఫికెట్ల దందా సాగుతోందని జీహెచ్‌ఎంసీ లో వెలుగు చూసిన ఫేక్ బర్త్, డెత్ సర్టిఫికెట్ల వ్యవహారమే సర్కారు అవినీతికి నిదర్శనమని ఆయన విమర్శించారు. హైదరాబాద్లో వేరే దేశాల నుంచి వచ్చిన పలువురు అక్రమంగా నివాసం ఉంటూ ఇక్కడ ఆధార్, ఓటర్ కార్డులు తీసుకోవడం తీవ్రమైన విషయమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.



కాగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలు ఫేక్ అని, రుణ మాఫీ, రైతు భరోసా, పెన్షన్ల పెంపు వంటివి బుట్ట దాఖలా అయ్యాయని ఆయన అన్నారు. పథకాల అమలు పెద్ద ఫాల్స్. కల్యాణ లక్ష్మి కింద తులం బంగారం ఇస్తామని మొండి చెయ్యి చూపించారు. రైతులకైతే తీరని ద్రోహం చేశారు. పంటలు కొనకుండా అన్నదాతలను ఆగం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో పర్సెంటేజీల రాజ్యం నడుస్తోంది.

కాంగ్రెస్ నేతలు బిల్లులు ఇప్పించి 20శాతం కమీషన్ కొట్టేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి పాలన గాలికొదిలేశారు. గల్లీలో వట్టి మాటలు చెబుతూ ఢిల్లీకి డబ్బు మూటలు మోస్తున్నారు. సీఎం ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొడుతుంటే మంత్రులు హెలీ క్యాప్టర్లు దిగడం లేదు. ఇందిరమ్మ ఇళ్ల పథకం పేరుతో కాంగ్రెస్ నేతలు ఫ్రాడ్ చేస్తున్నారు. ఇందిరమ్మ రాజ్యమంటే, ప్రజాపాలనంటే ఇదేనా? అని జీవన్ రెడ్డి నిలదీశారు.

## తెలంగాణ రైసింగ్‌ను
# కుట్ర దారులు ఆపలేరు

- ప్రజా పాలనలో 90 లక్షల కుటుంబాలకు సంక్షేమ పథకాలు
- జడ్చర్ల నియోజకవర్గంలో 16. 33/11కేవీ సబ్‌స్టేషన్లు ప్రారంభించిన అనంతరం నవాబుపేటలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



జడ్చర్ల: కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదు అన్నారు. మేం మిగులు విద్యుత్తు లక్ష్యంగా ముందుకు పోతున్నాం. కాంగ్రెస్ పాలనలో ఉత్పత్తి, జీవన ప్రమాణాలు పెరిగాయి. విద్యుత్ డిమాండ్ పెరిగింది. తెలంగాణ రైసింగ్ ను కుట్ర దారులు ఆపలేరు. కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదు అని ఎన్నికల ముందు టిఆర్ఎస్ నేతలు ప్రచారం చేశారు, మేం నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడమే కాదు మిగులు విద్యుత్తు లక్ష్యంగా ముందుకు పోతున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.

ఇందిరమ్మ ప్రభుత్వంలో రాష్ట్రంలో ఉత్పత్తులు పెరిగాయి ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయని డిప్యూటీ సీఎం వివరించారు. మార్చి 2023లో టిఆర్ఎస్ పాలనలో విద్యుత్ డిమాండ్ 15,497 మెగావాట్లు కాగా మార్చి 2025న కాంగ్రెస్ పాలనలో విద్యుత్తు పిక్ డిమాండ్ 17,162 మెగావాట్లకు చేరింది, ఒకేసారి 2,000 మెగావాట్ల మేరకు డిమాండ్ పెరిగినప్పటికీ రెప్పపాటు కూడా విద్యుత్తు సరఫరా లో అంతరాయం లేకుండా ముందుకు వెళ్ళామని డిప్యూటీ సీఎం వివరించారు.

2035 నాటికి తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్తు డిమాండ్ 33, 775 మెగావాట్లుగా అంచనా వేశాం, అందుకు తగిన విధంగా ఉత్పత్తి, సరఫరా కు అవసరమైన ప్రణాళికలను ఇప్పుడే సిద్ధం చేశామని తెలిపారు.

రాష్ట్రంలో సమృద్ధిగా విద్యుత్ సరఫరా ఉండడంతో ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారులు తెలంగాణ రాష్ట్రానికి తరలి వస్తున్నారని వారందరికీ అవసరమైన విద్యుత్ సరఫరా చేస్తాం, ప్రపంచం తోనే పోటీ పడతామని తెలిపారు.

తెలంగాణ రైసింగ్ను కుట్ర దారులు ఆపలేరు, ఈ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజల ప్రభుత్వం ద్వారానే సాధ్యం అన్నారు.

రాష్ట్రంలో 90 లక్షల కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయి, ఈ సంక్షేమాన్ని చూడలేని పథకాలు ప్రజలకు చేరవద్దు అనుకునే కొద్దిమంది మా ఆశయానికి సోషల్ మీడియా ద్వారా తూట్లు కొడవాలని చూస్తున్నారు అని డిప్యూటీ సీఎం అన్నారు.

ఈ రాష్ట్ర ప్రజలకు మేలు జరగవద్దని దయ్యాలు విక అట్టహాసం చేస్తున్నాయి, ప్రజలకు పథకాలు అందవద్దు, వారిలాగే దోపిడీ చేయాలని గత పాలకులు భావిస్తున్నారు కానీ ప్రజలే కేంద్రంగా పాలన జరగాలని మా తపన అని డిప్యూటీ సీఎం తెలిపారు.

కాంగ్రెస్ రాష్ట్ర ప్రజలను కష్టపెడుతుంది అని టీఆర్ఎస్ నేతలు ముసలి కన్నీరు కారుస్తున్నారు. ఈ ప్రభుత్వం పాలకుల కోసం కాదు ప్రజల కోసమే అని గుండెపై చేయి వేసుకొని తాను ధైర్యంగా చెబుతున్నానని డిప్యూటీ సీఎం అన్నారు.

ఒక ఇంట్లో 200 యూనిట్ల వరకు ఫ్రీ కరెంటు, ఒక్కొక్కరికి ఆరు కేజీల చొప్పున సన్న బియ్యం, దేశంలోనే ఏ రాష్ట్రంలోనూ సన్న బియ్యం పంపిణీ జరగడం లేదు అని డిప్యూటీ సీఎం అన్నారు. శక్తి ఉండి పనిచేసుకుంటాం అంటే ఉపాధి పని, చదువుకునే పిల్లలకు బలమైన ఆహారం అందించేందుకు 40 శాతం డైట్ చార్జీలు పెంచాం, ఉన్నత చదువులు చదువుకునే పిల్లల కోసం ఫీజు రీయింబర్స్మెంట్ చేస్తున్నాం.

ఆ ఇంట్లో ఎవరైనా జబ్బు పడితే పది లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా వైద్య సహాయం అందిస్తున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. చదువుకున్న వారికి ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రభుత్వ ఉద్యోగాలు రానివారికి రాజీవ్ యువ వికాసం కింద స్వయం ఉపాధి పథకం, ఆ ఇంట్లో రెండు లక్షల వరకు అప్పు తెచ్చుకున్న రైతుకు రుణమాఫీ నేరుగా రైతు అకౌంట్లో జమ చేశాం.

ప్రతి రైతుకు రైతు భరోసా కింద 12000, భూమిలేని ఇంట్లో వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద 12000, ఇల్లు లేని వారు ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షలు, ఇంట్లో వృద్ధులు వితంతువులు ఉంటే వారికి పెన్షన్ ప్రతినెల ఇచ్చేలా కార్యక్రమాలు చేస్తున్నామని వివరించారు.

గత ఎన్నికల ముందు పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భాగంగా వచ్చేది ఇందిరమ్మ ప్రభుత్వమే ఉద్దండపూర్ రిజర్వాయర్ కింద భూమి కోల్పోయిన రైతులకు పరిహారం అందిస్తామని హామీ ఇచ్చాం, ఆ మేరకు ప్రజా ప్రభుత్వం ఏర్పడింది ఉదండాపూర్ రైతులకు 70 కోట్లు విడుదల చేశామని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడే ఉండే పార్టీ కాంగ్రెస్ అన్నారు.

జూరాల నుంచి శ్రీశైలం వరకు చేపట్టిన ప్రాజెక్టులన్ని కాంగ్రెస్ తోనే సాధ్యం అయ్యాయి అన్నారు. పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో పాలమూరు ప్రాజెక్టు పరిధిలో ఒకరోజు స్విచ్ ఆన్ చేసి వెంటనే స్విచ్ ఆఫ్ చేయడం మినహా ఒక్క ఎకరాకు సాగునీరు ఇవ్వలేదు అని విమర్శించారు.

# గంధమల్ల రిజర్వాయర్ కాళేశ్వరంలో భాగమే

- కాళేశ్వరంలో భాగమని తెలియక నేడు శంఖుస్థాపన చేశారా?
- మల్లన్న సాగర్ నుంచే గంధమల్లకు నీటి తరలింపు
- రాజకీయాల కోసమే కాళేశ్వరంపై రేవంత్ రెడ్డి తప్పుడు ప్రచారం
- యాదాద్రి సాక్షిగా ప్రమాణం చేసి రైతురుణమాఫీ పూర్తిచేయలేదు.
- హామీలు నేరవేర్చనందుకు రేవంత్ రెడ్డి ప్రజలకు క్షమాపణలు చెప్పాలి
- తెలంగాణ ఫుడ్స్ మాజీ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్



హైదరాబాద్: కాళేశ్వరమే కూలిపోయిందని వంకర మాటలు మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి ఇప్పుడేలా గంధమల్ల ప్రాజెక్టుకు శంఖుస్థాపన చేశారని తెలంగాణ ఫుడ్స్ మాజీ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్ ప్రశ్నించారు. లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్న కాళేశ్వరం మీద కాంగ్రెస్ నేతలు చేసింది దుష్ప్రచారమని తెటతెల్లమైందని స్పష్టం చేశారు.

గంధమల్ల రిజర్వాయర్ పూర్తైతే నీటిని మల్లన్న సాగర్ నుంచి తరలించాలని ఇది కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ లోనే ఉందని గుర్తుచేశారు. హైదరాబాద్ కు తాగునీరు, గంధమల్ల రిజర్వాయర్‌కు నీటిని కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మల్లన్నసాగర్ నుంచే తరలించాలనే విషయం మర్చిపోయారా అని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు.

కేసీఆర్ ను సీఎంగా గద్దె దించేందుకు ఎన్నికల్లో అమలు కానీ దొంగ హామీలను ఇచ్చారని రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. ఇప్పుడు గద్దెనెక్కిన తరువాత హామీల అమలు ప్రక్కకు పెట్టి నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా అమలు కానీ హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసినందుకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

10 ఏళ్ల కేసీఆర్ పాలనలో చేసిన 4లక్షల కోట్ల అప్పుతో ఎన్నో ప్రాజెక్టులు కడితే రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన 18 నెలల్లో చేసిన లక్ష 75 వేల కోట్లతో ఏం అభివృద్ధి చేసిండో చెప్పాలని డిమాండ్ చేశారు.

కేసీఆర్ కు అధికారం ఇస్తే అటు ప్రజల సంక్షేమం, ఇటు రైతుల సంక్షేమం కోరుకుంటే.. రేవంత్ రెడ్డికి అధికారం ఇస్తే తెలంగాణ రాష్ట్రం సాధించిన కేసీఆర్ చావు కోరుకుంటున్నారని దుయ్యబట్టారు. ఇది రేవంత్ రెడ్డి నీచ సంస్కృతికి నిదర్శనమన్నారు. ఎన్నికల వేళ యాదాద్రి సాక్షిగా 100 శాతం రైతు రుణమాఫీ చేస్తానని ప్రమాణం చేసి 50 శాతం కూడా మాఫీ చేయని రేవంత్ రెడ్డి పాపాలు పుణ్యాల గురించి మాట్లాడితే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు.

కేసీఆర్ కమీషన్ ముందు హాజరుకానని ఎప్పుడు అనలేదని 11వ తేదిన హాజరవుతానని చెప్పారని గుర్తుచేశారు. అసలు విషయం తెలియకుండా మిడిమిడి జ్ఞానంతో అహంకారపూరిత మాటలు మాట్లాడడం మానుకోవాలని సూచించారు.

విచారణకు హజరవడానికి కేసీఆర్ ఎందుకు భయపడతారు. లక్షల ఎకరాలకు నీళ్లిచ్చి తెలంగాణను సస్యశ్యామలం చేశాడని తెలిపారు. ఓటుకు నోటు కేసులో డబ్బుల బ్యాగుతో దొరికిన వారు విచారణ, జైలు అంటే భయపడతారని వివరించారు.

18 నెలల కాలంలో కాంగ్రెస్ సర్కార్ చేసిందేమి లేదు కాబట్టే ఇలా డైవర్షన్ పాలిటిక్స్ పాల్పడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ హయంలో కరోనా ఆపద్కాలంలో సైతం రేషన్ బియ్యం అందించామని, ఇప్పుడు రేవంత్ రెడ్డి వచ్చిన తరువాత రేషన్ బియ్యం కోసం రోజుల కొద్ది లైనులో నిలబడాల్సి వస్తుందన్నారు.

# రేవంత్ రెడ్డి అదే కంపు నోరు.. అవే గబ్బు మాటలు!

- రేవంత్ రెడ్డి బుద్ధి కూడా వంకరనే
- అమలు చేయ చేత కాకనే బీఆర్ఎస్ పార్టీ మీద ఏడుస్తున్నావు
- మాజీమంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి



బాల్కొండ: ఆలేరు సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదే కంపు నోరుతో అవే గబ్బు మాటలు మాట్లాడాడు అని మాజీమంత్రి బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి దుయ్యబట్టారు.కుక్క తోక వంకర అన్నట్టు..రేవంత్ రెడ్డి బుద్ధి కూడా వంకరనే. అందుకే కనకపు సింహాసనం మీద శునకం కూర్చుండ బెడితే ఎలా ఉంటుందో...రేవంత్ రెడ్డి తీరు అలానే ఉంది.

సి.ఎం కుర్చీ ఎక్కినంక కూడా తనకు అలవాటు అయిన బజారుభాష పోవడం లేదు. అదే కంపు నోరు..అవే గబ్బు మాటలు. కొత్తగా చేసిన పనులు చెప్పడానికి ఏమి లేకనే అదికారంలోకి వచ్చి 18 నెలలు కావస్తున్నా ఇంకా కేసీఆర్ మీద పడి ఏడుస్తున్నాడు కేసీఆర్ కమిషన్ ముందు హాజరు కాను అనలేదు.మరో తేదీ అడిగారు.

70 ఏండ్ల వయసులో ఉన్న కేసీఆర్ అనుకోకుండా కాలు జారి పడితే ఏవో పాపాలు చేస్తే దేవుడు శిక్షించినట్టుగా మాట్లాడటం నీ కుసంస్కారాన్ని సూచిస్తుంది. యాదాద్రి సాక్షిగా ఆలేరు సభలో పాపాలు, శిక్ష అంటూ పెద్ద మాటలు మాట్లాడినావు. మరి ఎన్నికలప్పుడు అదే యాదాద్రి దేవుని మీద ఒట్టేసి రుణమాఫీ చేస్తా అని మాట తప్పిన నీకు ఆ దేవుడు ఏ శిక్ష వేయాలి ?

ఒకసారి అప్పు పుట్టడం లేదు అంటాడు..ఢిల్లీలో చెప్పులెత్తుకెళ్లే దొంగను చూసినట్టు చూస్తున్నారు అంటాడు, మళ్ళీ అదే నోటితో 1,60,000 కోట్ల అప్పు తెచ్చాను అంటాడు.ఏది నిజం? రాష్ట్రం దివాళా తీసింది, నన్ను కోసిన ఒక్క రూపాయి లేదు అంటాడు. మరి ఇవాళ ఆలేరులో 1300 కోట్లతో అభివృద్ధి పనులు ఎలా శంకుస్థాపన చేశారు? అట్లాగే నిన్న క్యాబినెట్ మీటింగ్‌లో 19,579 కోట్లతో మెట్రో రైల్ అభివృద్ధికి ఖర్చు చేస్తామని ఎలా చెప్పారు ?

33,000 కోట్లతో హ్యామ్ మాడల్ లో R&B మరియు పంచాయతి రోడ్లు అభివృద్ధి చేస్తాం అని ఎలా నిర్ణయాలు ఎలా తీసుకున్నారు. ఈ డబ్బులు ఎక్కడ నుండి వస్తాయి ? రోజుకో మాట మాట్లాడుతున్న ముఖ్యమంత్రి ది నోరు అనాల మోరి అనాల ? ఇది ప్రజలను మభ్యపెట్టడం కాదా ? నేను రాగానే 100 రోజుల్లో ఇచ్చిన హామీలు అన్ని అమలు చేస్తా అని ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చావు.

అధికారంలోకి వచ్చి 600 రోజులైనా ఏ ఒక్క హామీ అయిన సక్రమంగా పూర్తి స్థాయిలో అమలు చేశావా ? రుణమాఫీ , రైతు భరోసా అమలు ఎందుకు మధ్యలో ఆగిపోయినాయి..? అకాల మరణం చెందిన రైతుల కోసం కట్టవలసిన రైతు భీమా ప్రీమియం ఎందుకు కట్టడం లేదు ? తులం బంగారం ఎక్కడ? మహిళలకు 2500 ఏమైంది? నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేశావా ? విద్యార్థినులకు స్కూటీ లు ఏవి,విధ్యాభరోసా కార్డు కు భరోసా లేకుండా చేసావు. ఇందిరమ్మ ఇండ్లు , యువ వికాసం పార్టీ కార్యకర్తల పాలైంది,కౌలు రైతులకు రైతు భరోసా ఏటు పోయింది, ఉపాధి హామీ కూలీలకు 12,000 ఏమైంది ? ఏది సక్రమంగా అమలు చేసావు..ఇచ్చిన హామీలు అమలు చేయ చేత కాకనే ఇంకా బీఆర్ఎస్ పార్టీ మీద ఏడుస్తున్నావు

నువ్వు అధికారంలోకి వచ్చాక పేద ప్రజలపై చేస్తున్న అహంకారపూరిత పాలన పాపాలకు దేవుడు అవసరం లేదు ఈ ప్రజలే శిక్ష విధిస్తారు. ఎప్పుడైనా తెలంగాణ కు శ్రీరామ రక్ష కేసీఆరే. అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను జోడెడ్ల లాగా ముందుకు తీసుకెళ్లి తెలంగాణ ను దేశంలోనే అగ్రగమిగా నిలిపిన ఘనత కేసీఆర్ ది.

మంచిగా ఉన్న తెలంగాణ ను అధికారంలోకి వచ్చిన సంవత్సన్నర లోనే నీ పాలనతో నాశనం చేసావు.. అధికార మదంతో కన్నుమిన్ను కానక విర్రవీగుతున్నావు. కేసీఆర్ కి అధికారమిస్తే తెలంగాణ బాగు కోరిండు.. ప్రజలు నీకు అధికారం ఇస్తే తెలంగాణ ప్రజలను గాలికి వదిలి నీ బాగు నీ కుటుంబ బాగు కోరుతున్నావ్

దోచుకోవడానికి ఏ వ్యవస్థను రేవంత్ రెడ్డి వదిలిపెట్టడం లేదు. కాంగ్రెస్ పాలనలో అవినీతి రాజ్యం ఏలుతుంది. నీ పాలన తప్పిదాలు కప్పి పుచ్చుకోవడానికి ,నీమీద ప్రజల్లో వస్తున్న వ్యతిరేకత నుండి ప్రజల దృష్టి మరల్చడానికి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నావ్.

ఇప్పటికైనా గల్లి లీడర్ లా కాకుండా సి.ఎం లా వ్యవహరించు. ప్రజల కిచ్చిన హామీల అమలు పై దృష్టి పెట్టు. లేకుంటే రాబోయే కాలంలో శిశుపాలుడిలా నీవు చేసే పాపాలకు పాపం పండి ప్రజలు శిక్ష వేసే రోజు త్వరలోనే వస్తుంది.

# సంపాదకీయం..

## పర్యావరణహితంగా అభివృద్ధి సాగాలి!

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని అట్టహాసంగా జరుపుకున్నాం. ప్లాస్టిక్ నిషేధంపై నేతలంతా ఉపన్యాసాలు ఇచ్చారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని అంతా హితవు చెప్పారు. అసలు ప్లాస్టిక్ కవర్ల ఉత్పత్తిపై నిషేధం విధించే ఆలోచన మాత్రం పాలకులు ఎక్కడా ప్రస్తావించడం లేదు. పర్యావరణ విధ్వంసానికి కారణమైన ప్లాస్టిక్‌ను నిరోధించేందుకు చర్యలు తీసుకోవాలి. అలాగే అందుకు ప్రత్యామ్నా యాలు ఆలోచించాలి. హోటళ్లు, ఇళ్లలో ఆకులతో తయారు చేసే కవరల్ను వాడాలి. అరిటాకులు, మోదుగు, బాదామ్ ఆకులను వినియోగించేలా చేయాలి. ప్రధానంగా పెళ్లిళ్లు, హోటళ్లలో ఈ తరహా ప్రయోగం రావాలి. ఇకపోతే పేరుకుపోతున్న ప్లాస్టిక్‌ను ఏరిపారేసే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలి. తిరుమలలో లడ్డూలను ప్లాస్టిక్ కవర్లలో ఇవ్వకుండా తాటాకు బుట్టలు, తుంగతో చేసిన లేదా జనుముతో చేసిన కవర్లన వాడాలి. ప్రయత్నం చేస్తే ఏదీ అసాధ్యం కాదు. మరోవైపు అతివృష్టి, అనావృష్టి పరిస్థితుల నుంచి బయటపడాలి. నదులను శుభ్రం చేసి, అనుసంధానం దిశగా కార్యాచరణ సిద్దంచేయాలి. నదుల్లో ఎప్పుఊ నీరు అందుబాటులో ఉండేలా చూడాలి. యమునా కాలుష్యంపై ఢిల్లీ ఎన్నికల ముందు రోజూ వార్తలే. ఇప్పుడా విషయమే మరచి పోయారు. పాలకులు ఓటుబ్యాంక్ పథకాలు పక్కన పెట్టి ఇలాంటి వాటిని కూడా ఆలోచించాలి. భవిష్యత్ తరాల కోసం మనమంతా ఇప్పటినుంచే అడుగులు వేయాలి. వర్షాభావ పరిస్థితులు



పదేళ్లకోసారి తప్పవని నిపుణులు అంటున్నారు. నైరుతి ప్రవేశించినా నేటికీ తగిన వర్షం జాడలేదు. అడపాదడపా అక్కడక్కడా పడుతున్న వర్షం లెక్కల్లోకి రాదు. వర్షాలు ముఖం చాటేస్తే జలాశయాలు వట్టిపోతాయి. లక్షలాది మంది రైతులు వర్షాలు కురిసి కాలం కలసివచ్చినా పంఇంచిన పంటలకు ధరలు రాక నష్టపోతున్నారు. వర్షాలు పడని సంవత్సరంలో పంటలు ఎండిపోయి నష్టపోతున్నారు. కాలం అయినా గాని, కరువు అయినా గాని రైతుకు మిగిలేది అప్పులే. నిపుణుల సలహాతో వ్యవసాయరంగాన్ని పారిశ్రామిక రంగంగా అభివృద్ధి చేయగలిగితే దేశం ఆర్థికంగా బలోపేతం కాగలదు. గతంలో లాగా వాగులు వంకలు పొంగే పరిస్థితి లేదు. వర్షాల తీరు ఇలాగే ఉంటే నీటి కష్టాలు తప్పేలా లేవు. ఇలాంటి సందర్భాల్లోనే ప్రత్యామ్నాయాలు ఆలోచన చేయాలి. పాలకులకు దూరదృష్టి అవసరం. నదీజలాలలను ఏటా వృథాగా సముద్రంలోకి వదలాల్సిన దుస్థితి నుంచి బయట పడాలి. వాటిని సద్వినియోగం చేసుకునే ప్రయత్నం చేయాలి. నదీ జలాలలను దేశం మొత్తానికి అందేలా...ప్రణాళికలు రూపొందించాలి. నదుల అనుసంధానంపై చర్చించాలి. దీనిపై సమగ్ర నివేదికలు రూపొందించాలి. నిపుణలను నియమించి గంగా,యమున,బ్రహ్మపుత్ర నదులను అనుసంధానించే ప్రక్రియ చేపట్టాలి. ఈ దశలో నీటి సంరక్షణతో పాటు, రైతు సంక్షేమానికి చర్యలు తీసుకునే ప్రణాళికలు ముందుకు సాగాలి. మోడీ తొలినాళ్లలో నదుల అనుసంధానం గురించి మాట్లాడారు. కానీ ఇప్పుడా మాట ఎత్తడం లేదు. ఇకపోతే వర్షాల ద్వారా మనం పాఠాలు నేర్చుకోవాలి. వరదలను నివారించి, నీటిని నిల్వ చేసుకునే పద్దతలను అవలంబించాలి. దేశవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు పొంగుతున్న సమయంలో వాటిని జలాశయాల్లోకి మళ్లించేలా ప్రణాళికలు చేసుకోవాలి. ఉన్నకొద్దిపాటు ప్రాజెక్టుల నుంచి నీరు విడుదల చేయడంతో మళ్లీ సముద్రంలోకి నీరు చేరుతోంది. ముందస్తు ప్రణాళికలు లేకపోవడంతో దేశంలో నీటి యాజమాన్యం సరిగా లేదని ఏటా కురుస్తున్న వర్షాలు స్పష్టం చేస్తున్నాయి. దీనికితోడు అనేక జలాశయాల్లో పూడిక పేరుకుని పోతోంది. ఏటేటా వర్షాలతో ఒంద్రు చేరుతోందని నిపుణులు చెబుతున్నారు. గతంలో వరదలకు ఉత్తరాది, దక్షిణాది అన్న తేడా లేకుండా అనేక నదులు ఉప్పొంగాయి. చివరకు మళ్లీ నీరు సముద్రానికి చేరింది. ఈ దుస్థితి పోవాలంటే నీటి యాజమాన్యం అవసరం. ఇప్పటికైనా పాలకులు జాతీయ జలవిధానం రూపొందించాల్సి ఉంది. అలాగే వ్యవసాయంపై కూడా జీతాయ విధానంతో ముందుకు సాగాలి. వ్యవసాయాన్ని లాభసాటి చేసేలా, దిగుబడులు పెంచుకునేలా రైతులను ప్రోత్సహిచేలా చూసుకోవాలి. వివిధ రాష్ట్రాల్లో చెరువులను కబ్జాకోరులు మింగిన పాపానికి ఏటా కురుస్తున్న వర్షాలకు నగరాలు, పట్టణాలు, గ్రామాలు నీట మునిగిపోతున్నాయి. ఇదంతా పాలకుల పాపం కాక మరోటి కాదు. ఈ క్రమంలో గొలుసుకట్టు చెరువులను రక్షించుకోవాలి. పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని కనీసం ఇప్పటి నుంచయినా నీటి అవసరాలను గుర్తించి పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలి. వర్షపునీటిని ఒడిసి పట్టుకుని ముందుకు సాగేలా ప్రణాళికలు చేసుకోవాలి. ఇది రాష్ట్రానికి, దేశానికి కూడా వర్తించేలా ఉండాలి. వ్యవసాయ ఉత్పత్తులను పెంచి విదేశాలకు ఎగుమతి చేసే విధంగా సన్నద్ధం కావాలి. ఆర్థికమాంద్యం ముంచుకొస్తున్న వేళ కేంద్రం ఇప్పటి నుంచే చర్యలు తీసుకుంటే ఓ పదేళ్లకు కాని ఆచారణలోకి రాదు. వ్యవసాయరంగం పురోగమిస్తే, ధాన్యం దిగుబడులు తగ్గితే తప్ప భారత ఆర్థికరంగం పురోగ మించదు. ఇప్పటికే వరిధాన్యం ఇబ్బడి ముబ్బడిగా పండించడం వల్ల గోదాముల్లో మగ్గిపోతోంది. వాటిని వాడుకునే విధంగా కార్యక్రమాలు అమలు చేసుకోవాలి. అదేపనిగా వరి పండించకుండా ఇతర పంటలపైనా ప్రోత్సాహం కల్పించాలి. వంటనూనెల కోసం విదేశాలపై ఆధారపడకుండా దేశీయంగా నూనెగింజల ఉత్పత్తులను పెంచుకోవాల్సి ఉంది. ప్రధానంగా అనేకరకాల పప్పు ధాన్యాలు, వంట నూనెల దిగుమతులను పూర్తిగా నిషేధించుకుని, దేశీయంగా పండించుకునేలా వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి. కనీసం ఓ పదేళ్ల పాటు వ్యవసాయరంగ ఉత్పత్తులపై దృష్టి సారిస్తే భారతదేశం ఆర్థకంగా మళ్లీ పుంజుకోగలదు. ఆధునిక వ్యవసాయం దిశగా పురోగమించాలి. రోజురోజుకూ నిరుద్యోగం పెరిగడంతో.. ప్రజలు ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారు. వారిని వ్యవసాయం వైపు మళ్లించేలా పథకాలు చేపట్టాలి. తక్షణ ఉపాధికి ఇదొక్కటే ప్రత్యామ్నాయం కాగలదు. దీంతో ఆహార ఉత్పత్తులు కూడా పెరగగలవు.

# ఉపాధిరంగంగా ఫుడ్ ప్రాసెసింగ్

వ్యవసాయంరంగం అతిపెద్ద ఉత్పాదక రంగంగా మారేలా ప్రణాళికలు రూపొందించుకోవాల్సిన అసవరం ఉందని వ్యవసాయరంగ నిపుణులు అభిప్రాయ పడుతు న్నారు. సస్యవిప్లవానికి నాంది పలికేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలకు పూనుకోవాల్సిన తరుణమిదేనని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ 8నుంచి 9శాతం వరకూ వృద్ధి జరుగుతున్న ప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. అవసరం లేకున్నా ఇబ్బడిముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కూలీ కోసం పట్టణాలకు తరలి వెళుతున్న వారిని ఆదరించి వ్యవసాయం వైపు మళ్లించాలని సూచిస్తున్నారు. అలా చేయడంవల్ల ఆధునిక వ్యవసాయరంగం మారగలదని అన్నారు. ఇప్పుడు పండుతున్న పంటలకు కూడా సరైన ప్రాసెసింగ్ యూనిట్లు లేవని అంటున్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెంచితే ఉపాధి అవకాశాలు కూడా పెరుగు తాయని అంటున్నారు. ఇలాంటి యూనిట్లు పెట్టేవారిని ప్రోత్సహించాలి. బహుళ జాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలి. ఇకపోతే విదేశాల నుంచి నూనెల దిగుమతి వేరుశనగ రైతులకు శరాఘాతంగా మారింది. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూమిా సారం తగ్గుతోంది. ఏ పంటపండించినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. దీనికి తాజా ఉదాహరణ కంది, మిర్చి పంటలే. రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందిం చాలి. ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. వంటనూనెల మిల్లలును దేశీయంగా రూపొదించి, మన నూనెలను మనమే వాడగలిగేలా చేయాలన్నారు. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. ఇతర దేశాల



నుంచి ఆహార ధాన్యాల దిగుబడి తక్షణం ఆగిపోవాలని అన్నారు. అప్పుడు మన అసవరాలకు అనగుణంగా పంటల విధానం వస్తుందని అన్నారు.

దేశీయంగా ఉపాధి అవకాశాలు పెంచుకుంటూ.. ఉత్పత్తి రంగాలకు ఊతమిచ్చేలా సాగాల్సి ఉంది. అందుకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను పెంచు కోవాల్సి ఉంది. మరోవైపు ప్రతి సంవత్సరం వేలాది మంది రైతులు పట్టణాలకు వలస వెళ్ళి దినసరి కూలీలుగా మారు తున్నారు. చిన్నాచితక వ్యాపారాలతో తోపుడు బళ్లు నడుపుతున్నారు. వ్యవసాయ భూమి లేని కూలీలు కౌలుకు తీసుకొని నష్టాలపాలయి బ్రతుకునీడ్చ లేక,అవమానం భరించలేక, చివరికి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇప్పుడు అనేకమంది మళ్లీ వ్యవసాయం వైపు మళ్లుతున్నారు. వారి శక్తి సామర్థ్యాలను ఉపయోగించుకునేలా చేయాలి. ఈ క్రమంలో విదేశాలకు భారీగా ఎగుమతి చేసేలా పంటలు పండించగలగాలి. దీంతో మనకు విదేశీమారకం కూడా ఆదా కాగలదు. అలా పంటలు పండించే సత్తా మన రైతాంగానికి ఉందని గుర్తుంచుకోవాలి. మన రైతులనే ప్రోత్సహించి మన పంటలనే కాపాడుకునేలా రైతాంగ విధానాలు వస్తే తప్ప వారు బతికి బట్ట కట్టేలా లేరు. రైతుల సమస్యలను పట్టించుకునే దిశగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కీలక నిర్ణయాలు తీసుకోవాలి. ఏటా ఒక విధానంగా గాకుండా, రుణ మాఫీలు అవసరం లేని విధంగా రైతులు స్వయం సమృద్ధిగా ఎదిగేలా చేయాలి.

# పత్తి సాగుకే రైతుల మొగ్గు : సోయాతో నష్టాలు!

ఆదిలాబాద్ జిల్లాలో ఏటా పత్తి సాగుకే రైతులు మొగ్గు చూపుతున్నారు. ఈ ఏడాది పత్తి పంట సాగు వైపే రైతులు మళ్లీ పరుగులు తీస్తున్నారు. గత అనుభవంతోనే ఈసారి పత్తి పత్తి పంటను విత్తుతే చీడ పీడల నుంచి తట్టుకుని అధిక దిగుబడులు వస్తాయని పేర్కొంటున్నారు. వాణిజ్య పంటగా పత్తి పంటతో అప్పులు తీరే అవకాశం ఉందని రైతులు ధీమా





పంటను సాగు చేసేందుకు రైతులు అధికంగా ఆసక్తి చూపుతున్నారు.వర్షాధార పంటగా సాగయ్యే పత్తికి జిల్లా వాతావరణం అనుకూలంగా ఉండడంతో పాటు నల్లరేగడి భూముల్లో అధిక దిగుబడులు రావడమే అసలు కారణమని రైతులు చెబుతున్నారు. అధికారులు మాత్రం మిశ్రమ పంటలను సాగు చేస్తేనే మంచి ఫలితా లు వస్తాయని సూచిస్తున్నారు. రైతులు స్వయంగా పత్తి పంటను సాగు చేసిన అనుభవంతోనే ముందుకు సాగుతున్నారు. తొలకరి వర్షాలకే వ్యక్తం చేస్తున్నారు. గత కొన్నేళ్లుగా సంప్రదాయ పంటల సాగుతో రైతులకు భారీ నష్టాలు వస్తున్నాయని భావించిన ప్రభుత్వం గత ఏడాది నుంచి పత్తి పంట సాగును ప్రోత్సహిస్తూ వస్తోంది. దీంతో ప్రత్యామ్నాయ పంటలైన సోయా, కంది పంటల సాగు తగ్గుతూ వస్తోంది. పంట చేతికి వచ్చే సమయంలో సోయా, కంది పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతూ లబోదిబో మంటున్నారు. ఇలాంటి పరిస్థితు ల్లో ఈ ఏడాది పత్తి పంటనే సా గు చేసేందుకు జిల్లా రైతులు అ ధికంగా ఆసక్తి చూపుతున్నారు. అయితే అధికారులు భావిస్తున్నట్లుగా మిశ్రమ పంటల సాగు విస్తీర్ణం తగ్గి సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగే అవకాశం కనిపిస్తుంది. అంచనాలకు మించిన ధరలుఅంతర్జాతీయ మార్కెట్‌లో ధరల ఎచ్చుతగ్గుల కారణంగా పత్తి పంటకు ధరలు ఉండవని ప్రచారం జరిగినప్పటికీ గతేడు పత్తి పంటల ధరలు అంచనాలకు మించి ధర పలికింది. పంట చేతికి వచ్చినప్పటి నుంచి కొనుగోలు ముగిసే వరకు మద్దతు ధరను మించిన ధరలేదక్కాయి. తెల్ల బంగారం సిరులు కురిపించడంతో ఈ సారి కూడా రైతులు పత్తి పంటపై భారీ ఆశలు పెట్టుకుంటున్నారు. దీంతో ఈ ఖరీఫ్‌లో జిల్లాలో 20వేల ఎకరాలకు పై గా పత్తి పంట సాగు విస్తీర్ణం పెరిగిందని అధికారులే చెబుతున్నారు. ఇప్పటికే రైతులు విత్తనాలను కొనుగోలు చేసి తొలకరి వర్షం కోసం ఎదురు చూస్తున్నారు. ఒక ఏడాది నష్టం వచ్చిన మరో ఏడాది ఆదుకోకపోతుందా అనే భావనతో పత్తి పంటను సాగు చేసేందుకు రైతులు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు. అయితే ధరలు భాగానే ఉన్న పెట్టుబడి ఖర్చులు మరింతగా పెరిగి పోవడంతో లాభాలు అంతంత మాత్రంగానే వస్తున్నాయని రైతులు వాపోతున్నారు. జిల్లా సాగు భూమి విస్తీర్ణం 5 లక్ష ల 71 వేల ఎకరాలు కాగా ఈ సారి 3లక్షల 95వేల 200 ఎకరాలలో పత్తిపంట సాగయ్యే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. ఖరీఫ్ పంటల సాగుకు వ్యవసాయశాఖ అధికారులు ప్రణాళికలను సిద్ధం చేశారు. గతేడా కంటే ఈ ఏడాది సాగు విస్తీర్ణం గణనీయంగా పెరుగనుంది. మూడు నాలుగేళ్లుగా విస్తీర్ణం తగ్గినా గత ఏడాది ధరలు పుంజుకోవడంతో ఈసారి సాగుపై రైతులు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు.


## సమయపాలన ముఖ్యం ! (ఆధ్యాత్మికం)

తిరుమల,జూన్6(ఆర్‌ఎన్‌ఎ): భిష్యత్ కోసం చేసే ఆలోచనలు ఫలించాలంటే కార్యాచరణ కూడా ముఖ్యం. గాలిలో దీపం పెట్టి దేవుడా అంటే కుదరదు. ఒక్కోసారి ప్రణాళికులు విఫలం అవుతుంటాయి. అలాగని అధైర్య పడవద్దు. పదేపదే ప్రయత్నాలు చేయడం కూడా మానవద్దు. భవితకోసం చేసే ఆలోచనలు, కనే కలలు, అభిలాషలు, లక్ష్యాలు, కార్యాచరణ పథకాలు... వేటినైనా ఈ క్షణం నుంచే అమలు పరచాలి. జ్వరానికి ఔషధం ఈ క్షణం నుంచే తీసుకోవాలి. కూతురి పెళ్ళి చేయాలనుకొంటే ఆ శు భకార్యానికి అవసరమైన యత్నాలకు ఈ క్షణమే శుభకరం. ఈ క్షణం ఎలా ఉపయోగించుకొన్నామా అన్నదానిపైనే రాబోయే క్షణాల్లో ఫలితాలు ఉంటాయి. నిన్న అన్నది గతం. రేపు అనేది ఎవరూ ఊహించని రహస్యం. ఈ క్షణాలు ఒక బహుమానం. వాటిని ఆస్వాదించాలి. చింతించడం వల్ల నిన్నటి బాధ తీరదు. ఏమవుతుందోననే దిగులువల్ల రేపు సంభవించే సంఘటనలో మార్పు రాదు. గతానికి, భవితకు వారధి ఈ క్షణం. మన వెనక గతం ఉంది. దానినుంచి నేర్చుకోవాలి. మన ముందు భవిష్యత్తు ఉంది. దానికోసం సిద్ధం కావాలి. కానీ ఈ క్షణం మనది... దానిలో జీవించాలి. క్షణాలు గడిచే కొద్దీ గంట గడచిపోతుంది. గంటలు గడచిపోతే రోజులు గతాలవుతాయి. మనం విశ్రాంతి తీసుకోవలసింది ఎప్పుడంటే... అందుకు బొత్తిగా మనకు సమయం లేనప్పుడే! అందువల్ల సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి. సమయపానల మన ప్రణాళికలో భాగం కావాలి.

# మానసిక రుగ్మతలతో మొదటికే మోసం

మానసిక ఆరోగ్యమే జీవిత వికాసం. మానసిక ఆరోగ్య సమస్యల వల్ల జీవితాలు ఛిన్నాభిన్నమవుతున్నా యి. ఈ సమస్యల వల్ల ఉత్పాదకతకు నష్టం వస్తోందన్న అంశంపై ఎకనామిక్ సర్వే 2024 మొట్టమొదటిసారి దృష్టి కేంద్రీకరించింది. దేశంలోని వయోజనుల్లో 10.6% మంది మానసిక రుగ్మతలకు గురవుతున్నారని ఈ సర్వే అంచనా వేసింది. మానసిక ఆరోగ్య సమస్యల వల్లనే 2012 నుంచి 2030 కాల పరిధిలో 1.03 ట్రిలియన్ డాలర్ల మేరకు దేశంలో ఆర్థిక నష్టాలు ఎదురవుతాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనా వేసింది. ఈ సమయంలో యువభారతీయులు ఎదుర్కొనే మానసిక సమస్యలు మరింత ఎక్కువవుతాయని సూచించింది. దీని వల్ల విద్యా పనితీరు, సామాజిక ప్రవర్తనపై విపరీత ప్రభావం చూపించి, విద్యార్థుల పాలిట వ్యసనాలను ప్రేరేపిస్తుంది. ఉన్నత విద్యలో పోటీ క్రూరత్వం, సరైన ఉద్యోగాలు దొరకడంలో కష్టాలు, ఒత్తిడి స్థాయిలను, ఆందోళనలను పెంచుతున్నాయి.

ఎంపిక ప్రక్రియల తీరు వల్ల ప్రతిభావంతులైన అనేక మంది విద్యార్థులకు కూడా వ్యతిరేక ఫలితాలు ఎదుర్కోవలసి వస్తోంది. ఉన్నత చదువుల కోసం అమెరికాలో ఉన్నత చదువులను ఆశించే విద్యార్థుల వీసాలపై వేటువేయడం అనేక మంది భారతీయ విద్యార్థుల భవిష్యత్ అనిశ్చితిలో కొట్టుమిట్టాడుతోంది. కేరళలో భయంకరమైన డ్రగ్ సంక్షోభానికి విద్యాసంస్థలు కేంద్రాలుగా అవతరించడం ఆందోళన కలిగిస్తోంది. ఈ అనారోగ్యానికి మూలం సామాజిక ఆర్థిక అంశం. ఇది చట్టపరంగా పరిష్కరించాల్సిన సమస్య. అన్ని విధాలా అవకాశాలు కోల్పోయి కుంగుబాటుకు గురైన యువత మానసిక దౌర్బల్యాల వల్ల వ్యసనాలకు బానిస కావడం ఆయా కుటుంబాలకు, సమాజానికి తీవ్ర సమస్యగా తయారవుతోంది. మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వకపోవడం, స్వీయ భద్రత కల్పించకపోవడం విద్యావ్యవస్థ వైఫల్యాలు యువత స్వయంగా




పెడదారిపట్టడానికి ఒక కారణంగా చెప్పవచ్చు. మానసిక ఆరోగ్యంపై సోషల్ మీడియా ప్రభావం కూడా పనిచేస్తోంది. అందుకనే 16 ఏళ్ల లోపువారికి సోషల్ మీడియా వినియోగాన్ని ఆస్ట్రేలియా నిషేధించింది.

మన దేశంలో సైబర్ బెదిరింపులు, పోర్నోగ్రఫీ స్క్రీన్ ఎడిక్షన్‌కు బానిస కావడం, తదితర అనర్థాలను విద్యావేత్తలు, తల్లిదండ్రులు వ్యతిరేకిస్తున్నప్పటికీ తమ పిల్లల్లో అనారోగ్య లక్షణాలు, ఒంటరితనం, తదితర విపరీతాల వల్ల మనసులకు తీవ్ర నష్టం అవుతుండడాన్ని గమనించలేకపోతున్నారు. మనదేశంలో మానసిక ఆరోగ్యానికి సరైన ప్రాధాన్యం లభించడం లేదు. మానసిక రుగ్మతల్లో సగం వ్యక్తికి 14 ఏళ్ల వయసు వచ్చే ముందే తొలిసంకేతాలు చూపుతాయి. మూడొంతుల రుగ్మతలు 24 ఏళ్లకు ముందే ప్రారంభమవుతాయి. కౌమార దశలో 20% కంటే తక్కువ, పెద్దల్లో 44%వరకు మాత్రమే ప్రజలకు అవసరమైన చికిత్స లభిస్తోంది. వైద్యపరంగా ఎంతో పురోగతిలో ఉన్న అమెరికాలో ప్రతి ఐదుగురిలో ఒకరు మానసిక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. ప్రతి 25 మందిలో ఒకరు స్కిజో ఫ్రేనియా, బైపోలార్ డిజార్డర్ వంటి తీవ్ర సమస్యలతో సతమతం అవుతున్నారు. భారతదేశంలో ప్రతి 20 మందిలో ఒకరు కుంగుబాటుతో బాధపడుతున్నారని జాతీయ మానసిక ఆరోగ్య వ్యూహం (ఎన్‌ఎమ్‌హెచ్‌ఎస్) 201516 అధ్యయనంలో రుజువైంది.

లాన్‌సెట్ సైకియాట్రీ 2017లో అధ్యయనం ప్రకారం భారత దేశజనాభాలో 14.3% మానసిక రుగ్మతలతో బాధపడుతున్నారు. జాతీయ నేర గణాంకాల సంస్థ లెక్కల ప్రకారం 2019లో 1,39,123 మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారు. అంతకు ముందు సంవత్సరంతో పోలిస్తే ఇవి 3.4% పెరిగాయి. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరోసైన్సెస్ 201516లో దేశవ్యాప్తంగా చేసిన అధ్యయనం ప్రకారం 15 కోట్ల మంది భారతీయులకు చురుకైన మానసిక ఆరోగ్యం అవసరం. ఇందులో చికిత్స పొందుతున్న వారు 3 కోట్ల మంది కన్నా తక్కువే. భారతదేశం ప్రస్తుతం తన మొత్తం ఆరోగ్య బడ్జెట్‌లో మానసిక ఆరోగ్యం కోసం వెచ్చిస్తున్నది అతిస్వల్పం. అదికూడా పూర్తిగా వ్యయం కావడంలేదు. 2019లో రూ. 62,398 కోట్ల ఆరోగ్య సంరక్షణ బడ్జెట్‌లో జాతీయ మానసిక ఆరోగ్య కార్యక్రమాలకు నిధుల కేటాయింపు రూ. 50 కోట్ల నుంచి రూ. 40 కోట్లకు తగ్గింది. అంటే దేశ ఆరోగ్య బడ్జెట్‌లో మానసిక ఆరోగ్య సంరక్షణ కోసం కేటాయిస్తున్నది 0.06% మాత్రమే. నేషనల్ క్రైమ్ రికార్డు బ్యూరో (ఎన్‌సిఆర్‌బి) 2021 డేటా ప్రకారం దేశంలో 13,000 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారు.

ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్‌ఒ) అధ్యయనం ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 300 మిలియన్ మంది కుంగుబాటుకు గురవుతున్నారని, 2030 నాటికి అభిజ్ఞ, అభివృద్ధి, మేధో, మానసిక, శారీరక, ఇంద్రియ లేదా బహుళ కారకాల వల్ల వైకల్యాలు ఏర్పడే పరిస్థితికి దారి తీయవచ్చు. నైరాశ్యభారం దేశంలో కొనసాగడానికి కారణాలు తెలుసుకోవడానికి 2024లో అధ్యయనాలు కొనసాగాయి. 56 మిలియన్‌కు పైగా మంది నైరాశ్యంతో సతమతమవుతున్నారని తేలింది. ప్రతి 150 మందిలో ఒకరు ఈ పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. వీరిలో 70% మంది ఎలాంటి చికిత్సకు నోచుకోకుండా ఉండిపోతున్నారు. ఈ మానసికి స్థితి అసమతుల్యతను తక్కువ మానసిక స్థితి, శక్తి క్షీణించడం, ఆసక్తి కోల్పోవడం, స్వీయహాని ఆలోచనలు వంటి లక్షణాలుగా వర్గీకరించారు. ఇవి కాక ఉన్మాదపు పోకడలు కనిపిస్తుంటాయి. ఆత్మహత్యలతో జీవితాలను అంతం చేసుకున్న 60% మందిపై పరిశోధన కేంద్రీకరించగా, కుంగుబాటు, మానసిక స్థితి అసమతుల్యత వల్లనే ఇది జరిగిందని వెలుగులోకి వచ్చింది.

దేశంలో మానసిక ఆరోగ్యం చిత్రాన్ని పరిశీలిస్తే అనేక కారణాలు దీనితో ముడిపడి ఉంటున్నాయి, విద్యార్థులు, యువకుల విషయంలో భౌతికపరమైన అంశాల కోసం అన్వేషణ తీవ్రమైన పోటీగా మారడం, విశ్రాంతిపైన, ఒత్తిడి తగ్గించుకోవడం పైన దృష్టి పెట్టకపోవడం, ఫలితంగా జీవితాల్లో కుంగుబాటు పెరుగుతోంది. వీటన్నిటితో కలిపి ఇంటర్నెట్, సోషల్ మీడియాలతో విపరీతమైన ఒత్తిడులు పెరుగుతున్నాయి. మానసిక ఆరోగ్య సమస్యలను నివారించడానికి కేంద్ర ప్రభుత్వం అనేక ప్రయత్నాలు ప్రారంభించింది. అందులో నేషనల్ టెలిమెంటల్ హెల్త్ ప్రోగ్రామ్ (టెలి మానస్ ), ఆయుష్మాన్ భారత్, హెచ్‌డబ్లుసి స్కీమ్ ఉన్నాయి. టెలిమాన్సాస్ 24 గంటలూ మానసిక వైద్యాన్ని ఉచితంగా టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ ద్వారా అందిస్తుంది. ఆయుష్మాన్ భారత్ స్కీమ్ మానసిక వైద్య సేవలను ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కింద సమన్వయం చేసి అందిస్తుంది. మానసిక అనారోగ్యాన్ని కల్పించే అంశాలు రానున్న కాలంలో మరీ ఎక్కువయ్యే పరిస్థితులు న్నాయి. క్రియాశీలకంగా ముందు చూపుతో వ్యవహరిస్తే సమర్థవంతమైన ప్రత్యామ్నాయాలు లభిస్తాయి.

తెలుగు దినపత్రిక https://aksharagalam.com
అక్షరగళం
ప్రతి అక్షరం ప్రజల కోసం



# బనకచర్లను అడ్డుకుంటాం..

**- బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణకి అన్యాయం**

**- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

హైదరాబాద్:బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతోందని, ఈ ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీ కరించేది లేదని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. "ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా 724 టీఎంసీలు కాగా, బీఆర్ఎస్ హయాంలో 1,254 టీఎంసీల నీటిని ఆంధ్రప్రదేశ్ తరలించుకుపోతుంటే గత ప్రభుత్వం సహకరించింది. తుమ్మిడిహట్టి వద్ద కాకుండా మేడిగడ్డ వద్ద కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించడం వల్ల రూ.68 వేల కోట్ల అదనపు భారం పడింది. ఆంధ్రప్రదేశ్‌కు 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు చాలని సంతకం చేసింది గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా?" అని ప్రశ్నించారు.

తెలంగాణ నీటి హక్కుల పరిరక్షణ కోసం రాజీలేని పోరాటం చేస్తాం. ఈ విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు. రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఈ విషయంలో చొరవ తీసుకుని కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని కోరారు.

ఈ ప్రాజెక్టు అంతర్రాష్ట్ర జలవివాదాల పరిష్కార నిబంధనలకు, జీఆర్ఎంబీ, సీడబ్ల్యూసీ మార్గదర్శకాలకు, అపెక్స్ కౌన్సిల్ ఆదేశాలకు పూర్తిగా విరుద్ధంగా ఉందని..ఈ అంశంపై తమ అభ్యంతరాలను వివరిస్తూ కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సి.ఆర్. పాటిల్, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌లకు ఇప్పటికే లేఖలు రాశామని తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ నుంచి ఇప్పటివరకు ఎలాంటి ప్రతిపాదనలు తమ వద్దకు రాలేదని, ఒకవేళ వస్తే అన్ని నిబంధనలను క్షుణ్ణంగా పరిశీలిస్తామని పాటిల్ చెప్పారు. చట్ట ప్రకారమే ముందుకెళ్తామని ఆయన హామీ ఇచ్చారు అని తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ చేస్తున్న ఉల్లంఘనలను తాము రాసిన లేఖల్లో సమగ్రంగా వివరించామని, చట్టవిరుద్ధమైన పనులకు కేంద్ర ప్రభుత్వం సహకరిస్తుందని తాము భావించడం లేదని, ఒకవేళ తెలంగాణకు అన్యాయం జరిగితే మాత్రం ఎంతవరకైనా పోరాడతామని హెచ్చరించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు.

# మంది పెళ్ళిళ్ళలకు మంగళహారతి పెట్టినట్టు ఉంది

**రేవంత్ రెడ్డి వచ్చాక ఆగం ఆగం జగన్నాథం**

**క్యాబినెట్‌లో అర గ్యారెంటీ పైన కూడా చర్చ జరగలేదు**

**బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్**

ఖమ్మం: నిరుద్యోగ యువతకు, ఉద్యోగస్తులకు కాంగ్రెస్ ప్రభుత్వం క్షమాపణ చెప్పాలి. 6 గంటల పాటు జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఆరు గ్యారెంటీలు కాదు కదా అర గ్యారెంటీ పైన కూడా చర్చ జరగలేదు.

రాష్ట్రంలో ఒక ప్రభుత్వం ఉందని ప్రజలను నమ్మించడం కోసం క్యాబినెట్ సమావేశం పెట్టినట్టుంది.



ప్రజల సమస్యలు చర్చించడానికి కాదు. ప్రజా వ్యతిరేకత కప్పి పుచ్చడం కోసం ఈ క్యాబినెట్ మీటింగ్ పెట్టారు. రాజీవ్ యువ వికాసానికి 16 లక్షల 22 వేల అప్లికేషన్ లు వచ్చాయని, అది వికాసం చెందక ముందే విధ్వంసం అయింది. ఊరిచ్చి ఊరిచ్చీ ఒక్క పీఆర్సీ ఇస్తానంటున్నారు. 2వది ఆరు నెలల తర్వాత అంటున్నారు. అది హక్కుగా వచ్చేదే కదా? మీ గొప్పదనం ఏంటి?

ఇదే జిల్లాకు చెందిన మంత్రి బట్టి విక్రమార్క అసెంబ్లీలో జాబ్ క్యాలెండర్ ప్రవేశ పెట్టారు. కాబట్టి, దాని పై క్యాబినెట్ లో ఎందుకు చర్చించలేదో చెప్పాలి. కాంట్రాక్ట్ ఉద్యోగుల శ్రమదోపిడి పై చర్చ జరగాలి. ప్రభుత్వ ఉద్యోగులకు సమానంగా వారికి కూడా ప్రభుత్వం నుంచి అన్ని రకాల సహాయం అందాలి.

పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్ మెంట్ పై చర్చ లేదు. ఉద్యోగ నోటిఫికేషన్ ల పై క్లారిటీ రాలేదు. క్యాబినెట్ సమావేశంలో ఏం చర్చ జరిగింది అసలు!? ఎట్టకేలకు రాష్ట్రంలో పరిపాలన జరుగుతుందని, క్యాబినెట్ అంటూ ఒకటి ఉందని, గెలిపించి అధికారం ఇచ్చిన కర్మకు అర్నెల్లకోసారి ప్రజల గురించి ఆలోచిస్తున్నారని మీడియా ద్వారా ప్రజలకు చెప్పడం కోసం ఈ క్యాబినెట్ మీటింగ్ పెట్టినట్టు స్పష్టమైంది.

ఎనకటికి ఒక సామెత ఉండేది. ముందు నాగలి సక్కగ పోతే వెనక నాగలి సక్కగ వస్తదని.. కానీ, కాంగ్రెస్ పార్టీలో దేశవ్యాప్తంగా మొదటి నుండి అంత వంకరేనాయె. రేవంత్ రెడ్డి వచ్చాక ఆది ఇంకా ఆగం ఆగం జగన్నాథం అయ్యే.

కానీ, ఈ క్యాబినెట్ మీటింగ్ లో తీసుకున్న నిర్ణయాలు చూస్తే ప్రజల సమస్యలు దూరం చేయడానికి, పాలన పై చిత్తశుద్ధి తో పెట్టినట్టు లేదు. ప్రజా వ్యతిరేకతను కప్పి పుచ్చడం కోసం పాలనకు డెంటింగ్ చెయ్యడం కోసం పెట్టినట్టుంది.

6 గంటల పైగా జరిగిన క్యాబినెట్ సమావేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి ప్రధాన కారణమైన ఆరు గ్యారంటీల అమలు పై అసలు చర్చ జరగలేదు. ఆరు గ్యారెంటీలు కాదుకదా అర గ్యారంటీ పైన కూడా క్లారిటీ ఇవ్వలేదు. ప్రజలంతా ఆశగా ఎదురుచూసిన అంశాలు కాకుండా, ఇందులో కూడా ఏ నిర్ణయం తీసుకుంటే అందులో కొంత కమిషన్ నలవొచ్చో చూసుకొని వాటినే ముందేసుకున్నట్లు స్పష్టంగా కనిపిస్తుంది.

యువత ఎంతో ఆశగా ఎదురుచూసిన ఉద్యోగ నోటిఫికేషన్ ల పై ఊసే లేదు. జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉద్యోగాల పై మాట్లాడుతారు అనుకున్నాం. ఆఖరికి క్యాబినెట్ సమావేశంలో కూడా ఉద్యోగాల ఊసే లేదు. పైగా ఎక్కడ మీటింగ్ పెట్టినా, ఎక్కడ ఉద్యోగాల అంశం వచ్చినా 60 వేల ఉద్యోగాలు నేనే ఇచ్చామని బుకాయిస్తున్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం లో ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్ లకు అపాయింట్మెంట్ లీటర్లు ఇచ్చి నేనే ఇచ్చానని పోసులు కొడుతున్నారు. ఇది చూస్తుంటే రేవంత్ రెడ్డి వ్యవహారం మంది పెళ్ళిళ్ళలకు మంగళహారతి పెట్టినట్టు ఉంది.

స్వయంగా ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి ఇంత అబద్ధాల కొరుగా పట్టపగలే అబద్ధాల నిజం చెయ్యడానికి సిగ్గు లేకుండా ప్రయత్నం చేస్తుంటే ఇంకెవరు నమ్ముతారు? అందుకే నిస్సిగ్గుగా నన్నెవరూ నమ్మడం లేదు. దొంగను చూసినట్టు చూస్తున్నారని ఆవేదన చెందుతున్నారు. నీలాంటి వాణ్ణి అలాగే చూస్తారు మరి!

ప్రియాంక గాంధీ వచ్చి యూత్ డిక్లరేషన్ ఇచ్చారు. 125 ఏళ్ల గ్రాండ్ ఓల్డ్ పార్టీ అధినాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను కూడా తెలంగాణ ఇక నమ్మే పరిస్థితి లేదు. 18 నెలల నుండి పీఆర్సీ ప్రస్తావనే లేదు.

# రిటైర్మెంట్‌తో మా నాన్న నిరాశపడ్డాడు

**టీమ్ఇండియా స్టార్ ప్లేయర్ రోహిత్ శర్మ**



టీమ్ఇండియా స్టార్ ప్లేయర్ రోహిత్ శర్మ సడెన్‌గా టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించడం క్రీడా ప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురి చేసింది. రోహిత్ టెస్టులకు గుడ్ బై చెప్పడం తన ఫ్యాన్స్‌కు అస్సలు నచ్చలేదు. అయితే ఈ నిర్ణయం అభిమానులనే కాదు, హిట్‌మ్యాన్ తండ్రిని కూడా బాధ పెట్టింది. తన తండ్రికి వన్డే, టీ20 ఫార్మాట్ కంటే టెస్టు క్రికెటే ఎంతో ఆసక్తి అంట. ఈ విషయాన్ని రోహిత్ తాజాగా చెప్పాడు. అందుకే ఈ రిటైర్మెంట్‌తో తన తండ్రి నిరాశ పడినట్లు తెలిపాడు.'మా నాన్న ట్రాన్స్‌పోర్ట్ కంపెనీలో పని చేసేవారు. మా కెరీర్ కోసం ఆయన అనేక త్యాగాలు చేశారు. ఆయనకు టెస్టు క్రికెట్ అంటే చాలా ఇష్టం. నేను వన్డేలో 264 పరుగులు చేసినా, మా నాన్న పెద్దగా ప్రశంసించలేదు. అది నాకు ఇప్పటికీ గుర్తుంది. కానీ టెస్టు క్రికెట్‌లో 30, 40, 50, 60 పరుగులు చేసిన సందర్భాల్లో ఆ ఇన్నింగ్స్ గురించి నాతో కచ్చితంగా మాట్లాడేవారు. ఆయన టెస్టు ఫార్మాట్‌పై ప్రేమ ఉందనేందుకు ఇదే నిదర్శనం. అందుకే నేను టెస్టు రిటైర్మెంట్ అనౌన్స్ చేయడం ఆయనకు నచ్చలేదు. కానీ తర్వాత ఆయన నా నిర్ణయాన్ని అంగీకరించారు' అని రోహిత్ శర్మ ముంబయిలో పాల్గొన్న ఈవెంట్‌లో వివరించాడు. కాగా, 2014లో శ్రీలంకపై వన్డే మ్యాచ్‌లో రోహిత్ 264 పరుగులు చేసి చరిత్ర సృష్టించాడు.

కాగా, రోహిత్ గతనెల 07న టెస్టుల నుంచి తప్పుకుంటున్నట్లు అకస్మాత్తుగా ప్రకటన చేశాడు. ఈనెలలో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్తాడని భావించిన క్రమంలో రోహిత్ నిర్ణయం అందర్నీ షాక్‌కు గురి చేసింది. 2013లో టెస్టుల్లో అరంగేట్రం చేసిన హిట్‌మ్యాన్ 12ఏళ్లు టీమ్ఇండియాకు ప్రాతినిధ్యం వహించాడు.సుదీర్ఘ టెస్టు కెరీర్‌లో భారత్ తరఫున రోహిత్ 67 మ్యాచ్‌లు ఆడాడు. అందులో 40.58 సగటున 4301 పరుగులు చేశాడు. ఇందులో 12 సెంచరీలు, 18 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 88 సిక్స్‌లు బాదాడు. గతేడాది డిసెంబర్‌లో ఆస్ట్రేలియాపై చివరి టెస్టు ఆడాడు. 2024లోనే టీ20లకు కూడా రిటైర్మెంట్ ఇచ్చేసిన రోహిత్ ఇకపై వన్డేల్లోనే కనిపించనున్నాడు.

# జామీ ఒవర్టన్ రీ ఎంట్రీ

**టీమిండియాతో టెస్ట్ సిరీస్‌కు ఇంగ్లాండ్ జట్టు ప్రకటన**

టీమిండియాతో ఈనెల 20 నుంచి ప్రారంభమయ్యే తొలి టెస్టుకు 14 మందితో కూడిన బృందాన్ని ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు ప్రకటించింది. ఈ జట్టులో పలువురు ఆటగాళ్లు రీ ఎంట్రీ ఇస్తున్నారు. ఇందులో ముఖ్యంగా జామీ ఒవర్టన్ గాయం నుంచి కోలుకుని ఈ టెస్టుకు అందుబాటులో ఉంటున్నాడు. అలాగే ఇటీవలే ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025లో దుమ్ము రేపిన జాకబ్ బెతెల్ కూడా పిలుపు వచ్చింది. వీరి రాకతో ప్లేయింగ్ లెవన్ ఎంపికపై టీమ్ మేనేజ్మెంట్ లో చిన్నగా తలనొప్పి మొదలైంది. వైట్ బాల్ క్రికెట్ లో రెగ్యులర్ ఆటగాడైన ఓవర్టన్ 2022లో న్యూజిలాండ్ పై అరంగేట్రం చేశాడు. ఆ టెస్టులో రెండు వికెట్లతో పాటు 97 పరుగులు చేసి, తాను ఆల్ రౌండర్ నని ఘనంగా చాటాడు. అయితే తొలి టెస్టుకు తను ఫుల్ ఫిట్ నెస్ తో ఉన్నాడా.. లేదా అనే విషయంపై స్పష్టత లేదు. ఇటీవల వెస్టిండీస్ తో జరిగిన మూడు వన్డేల సిరీస్ లో తను చేతిలేలి గాయంతో బాధపడ్డాడు. దాని నుంచి ఎప్పుడు కోలుకుని ఫుల్ ఫిట్ గా అవుతాడో క్లారిటీ లేదు. ప్రస్తుతం అతని పరిస్థితిని మెడికల్ టీమ్ అబ్జర్వ్ చేస్తున్నట్లు క్రికెట్ బోర్డు తెలిపింది. ఇక కౌంటీల్లో తనతోపాటే ఆడే మరో పేసర్ గస్ అట్కిన్సన్ ఈ స్క్వాడ్ లోకి గాయం కారణంగా ఎంపికవలేదు. ఇటీవల జింబాబ్వేతో జరిగిన ఏకైక టటెస్టులో తను తొడ కండరాల గాయానికి గురయ్యాడు. ప్రస్తుతం చికిత్స తీసుకుంటున్నాడు. భారత్ తో మ్యాచ్ కు మరో ఇద్దరు పేసర్లకు చోటు కల్పించారు. క్రిస్ వోక్స్ తోపాటు బ్రైడెన్ కార్స్ ను జట్టులోకి ఎంపిక చేశారు. అనుభవం కల వోక్స్.. మంచి బౌలింగ్ తో పాటు బ్యాటింగ్ కూడా చేయగలడు. ఇక కార్స్ కూడా ఆల్ రౌండర్ గా ఇప్పుడిప్పుడే నిరూపించుకుంటున్నాడు. ఇక వోక్స్ రాకతో శామ్ కుక్ డగౌట్ కే పరిమితమయ్యే అవకాశముంది. మరో ఎండ్ లో బెతెల్ రాకతో టాపార్డర్ లో ఒలీ పోప్, ఓపెనర్ జాక్ క్రాలీ స్థానాలకు ముప్పు ఎదురయ్యే అవకాశముంది. తను న్యూజిలాండ్ పై అరంగేట్రం



చేసి 52కిపైగా సగటుతో మూడు అర్ధ సెంచరీలు సాధించాడు. అయితే ఇటీవలే జరిగిన జింబాబ్వేపై టెస్టులో ఈ ఇద్దరు సెంచరీలు చేయడం ఊరట. అనుభవానికి పెద్ద పీట వేస్తే, ఈ ఇద్దరికే తుది జట్టులో చోటు దక్కే అవకాశముంది. ఇక ఐదు టెస్టుల సిరీస్ లో భాగంగా తొలి మ్యాచ్ హెడింగ్లీతో జరుగనున్న సంగతి తెలిసిందే.

**భారత్‌తో తొలి టెస్టుకు ఇంగ్లాండ్ జట్టు స్క్వాడ్:** బెన్ స్టోక్స్ (కెప్టెన్), షోయబ్ బషీర్, జేకబ్ బెథెల్, హ్యారీ బ్రూక్, బ్రైడన్ కార్స్, సామ్ కుక్, జాక్ క్రాలీ, బెన్ డకెట్, జేమీ ఓవర్టన్, ఓల్లి పోప్, జో రూట్, జేమీ స్మిత్ (వికెట్ కీపర్), జాష్ టంగ్, క్రిస్ వోక్స్.

# స్పిన్నర్ పీయూశ్ చావ్లా రిటైర్మెంట్



టీమ్ఇండియా సీనియర్ లెగ్ స్పిన్నర్ పీయూష్ చావ్లా అంతర్జాతీయ క్రికెట్ కు వీడ్కోలు పలికాడు. తాను అన్ని ఫార్మాట్ల క్రికెట్ నుంచి తప్పుకుంటున్నట్లు శుక్రవారం ప్రకటించాడు. తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని ఇన్‌స్టాలో ప్రకటిస్తూ పోస్ట్ షేర్ చేశాడు. కెరీర్‌లో తనకు సహాయ సహకారాలు అందించిన కుటుంబ సభ్యులు, ఐపీఎల్ ఫ్రాంఛైజీలు, అభిమానులకు ఈ సందర్భంగా థాంక్స్ చెప్పాడు.కాగా, 36ఏళ్ల పీయూష్ 2007 టీ20 ప్రపంచ కప్, 2011 వన్డే వరల్డ్ కప్ గెలిచిన భారత జట్టులో సభ్యుడు. భారత్ తరఫున మూడు టెస్టులు, 25 వన్డేలు, 7 టీ20లు ఆడాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో ఎక్కువగా అవకాశాలు దక్కలేదు. అంతర్జాతీయ క్రికెట్‌లో పీయూశ్ ఆఖరి మ్యాచ్ ఆడి దశాబ్దం దాటింది. 2012 డిసెంబర్‌లో ఇంగ్లాండ్‌పై లాస్ట్ మ్యాచ్ ఆడాడు. టెస్టుల్లో 7, వన్డేల్లో 32, టీ20ల్లో 4 వికెట్లు కూల్చాడు.అయితే అంతర్జాతీయ క్రికెట్‌లో రాణించలేకపోయినా, ఫ్రాంఛైజీ క్రికెట్‌లో పీయూష్ చావ్లా సత్తా చాటుకున్నాడు. ఐపీఎల్ మాత్రం అదరగొట్టాడు. కోల్‌కతా నైట్‌రైడర్స్, ముంబయి ఇండియన్స్ జట్ల తరఫున ఆడాడు. కెరీర్‌లో 192 మ్యాచ్‌ల్లో 192 వికెట్లు పడగొట్టాడు. అలాగే 446 ఫస్ట్ క్లాస్ వికెట్లు, 319 టీ20 వికెట్లు పడగొట్టాడు. ఐపీఎల్‌లో పలు టీమ్‌ల తరఫున ఆడాడు. 2012, 2014లో ఐపీఎల్ టైటిల్ గెలిచిన కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టులో సభ్యుడిగా ఉన్నాడు.

# రోహిత్ శర్మనే నాకు ఆదర్శం

**- యువ క్రికెటర్ శుభ్‌మన్ గిల్**

టీమిండియా క్రికెట్‌లో కొత్త అధ్యాయం ప్రారంభమైంది. ఇటీవల టెస్ట్ కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టిన యువ క్రికెటర్ శుభ్‌మన్ గిల్, గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో తన భావాలను బహిరంగంగా పంచుకున్నాడు. ఈ సమావేశంలో గిల్‌తో పాటు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ కూడా పాల్గొన్నారు. ఇంగ్లండ్ పర్యటన నేపథ్యంలో జరిపిన ఈ సమావేశంలో శుభ్‌మన్ కీలక వ్యాఖ్యలు చేశాడు. గిల్మాట్లాడుతూ,రోహిత్ శర్మ తరహాలోనే ఆటగాళ్ల కెప్టెన్‌గా ఉంటానని టీమిండియా నయా సారథి తెలిపాడు. టీమిండియా టెస్ట్ కెప్టెన్సీ సవాల్‌తో కూడుకున్నదని, ఈ ఛాలెంజ్‌ను స్వీకరించేందుకు తాను సిద్దంగా ఉన్నానని చెప్పాడు. కెప్టెన్‌గా ప్రత్యేకమైన శైలిని అనుసరించానని స్పష్టం చేశాడు. ఆటగాళ్లలో భద్రతభావాన్ని కలిగిస్తానన్నాడు. ఇంగ్లండ్ పర్యటన నేపథ్యంలో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తో కలిసి శుభ్‌మన్ గిల్ గురువారం మీడియా సమావేశంలో పాల్గొన్నాడు. ఇంగ్లండ్ పర్యటనను ఉద్దేశించి ఆసక్తికర విషయాలను పంచుకున్నాడు. గిల్ మాట్లాడుతూ,వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా బుమ్రా అన్ని మ్యాచ్‌లకు అందుబాటులో లేకపోతే అతని స్థానాన్ని భర్తీ చేయగల ఆటగాళ్లు జట్టులో ఉన్నారని గిల్ తెలిపాడు. 'భారత జట్టులో నాణ్యమైన పేసర్లు ఉన్నారు. మా పేస్ విభాగం బలంగా ఉంది. మా పేసర్లు ఎలాంటి స్థితిలోనైనా రాణించి జట్టును గెలిపించగలరు.కెప్టెన్‌గా నేను ప్రత్యేకమైన శైలిని అనుసరించను. రోహిత్ శర్మ తరహాలోనే ఆటగాళ్లకు అండగా ఉంటూ వారితో సత్సంబంధాలు పెంచుకుంటా. వారితో మాట్లాడుతూ భద్రతాభావాన్ని కలిగిస్తా. వాళ్లతో వాళ్ల బలాలు, బలహీనతల గురించి చర్చిస్తా.ఓ సారథిగా ఇది చాలా ముఖ్యం. భద్రతా భావం కలిగినప్పుడే ఆటగాళ్లు నూరు శాతం కష్టపడతారు.ఇంగ్లండ్ పర్యటనలో బ్యాటర్‌గా జట్టును ముందుండి నడిపించాలని భావిస్తున్నా. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ సుదీర్ఘ కాలం భారత జట్టుకు ఆడి ఎన్నో విజయాలు అందించారు. వారి స్థానాలను భర్తీ చేయడం చాలా కష్టం.అని శుభ్‌మన్ గిల్ చెప్పుకొచ్చాడు. జూన్ 20 నుంచి టీమిండియా ఇంగ్లండ్ పర్యటన ప్రారంభం కానుంది. లీడ్స్ వేదికగా జరిగే తొలి టెస్ట్‌తో ఐదు టెస్ట్‌ల సిరీస్ మొదలవ్వనుంది. ఈ సిరీస్‌తోనే డబ్ల్యూటీసీ 2027 ఎడిషన్ కు తెరలేవనుంది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ లేకుండా టీమిండియా ఇంగ్లండ్‌లో పర్యటించనుంది. దాంతో ఈ సిరీస్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.



# ఆర్సీబీ మార్కెటింగ్ హెడ్ అరెస్ట్



రాయల్ చాలెంజర్స్ బెంగళూరు మేనేజ్ మెంట్ కు బిగ్ షాక్ తగిలింది. జూన్ 4 బుధవారం ఎం. చిన్నస్వామి స్టేడియం వెలుపల జరిగిన తొక్కిసలాట ఘటనకు సంబంధించి బెంగళూరు పోలీసులు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మార్కెటింగ్ హెడ్ నిఖిల్ సోసాలేను అరెస్టు చేశారు. నిఖిల్ సోసాలే బెంగళూరు నుండి ముంబైకి బయలుదేరినప్పుడు అరెస్టు జరిగింది. బెంగళూరు విమానాశ్రయంలో ఆయనను అరెస్టు చేశారు.నిఖిల్ తోపాటు విజయోత్సవ ఈవెంట్ నిర్వాహక సంస్థ డీఎన్ఏ ఎంటర్ టైన్ మెంట్ నెట్ వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన ముగ్గురు సిబ్బందిని కూడా పోలీసులు అరెస్టు చేశారు. ఆర్సీబీ టీమ్ మేనేజ్ మెంట్ నిఖిల్ కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ విజయోత్సవ ఈవెంట్ను కూడా డీఎన్ఏ సంస్థతో కలిసి ఆయనే కోఆర్డినేట్ చేసినట్లు పోలీసులు చెబుతున్నారు. కాగా బుధవారం సాయంత్రం చిన్నస్వామి స్టేడియం దగ్గర జరిగిన తొక్కిసలాటలో 11 మంది మరణించిన విషయం తెలిసిందే. 50 మందికిపైగా గాయపడ్డారు. విజయోత్సవ ర్యాలీ నిర్వహణపై చేసిన భిన్నమైన ప్రకటనలే ఈ దుర్ఘటనకు ప్రధాన కారణమని సోషల్ మీడియాలో చర్చలు మొదలయ్యాయి. అందర్నీ ఏకకాలంలో అనుమతించడం వల్లే ఈ తొక్కిసలాట జరిగిందని ప్రత్యక్ష సాక్షులు అంటున్నారు. కర్నాటక హైకోర్టు కూడా ఈ ఘటనను సుమోటోగా పరిగణించి విచారణ చేపట్టింది. లక్షలాది మంది క్రీడాభిమానులతో ముడిపడిన కార్యక్రమాన్ని నిర్వహించడంలో వైఫల్యం ఎవరిదో తేల్చి చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ నేపథ్యంలో కోర్టు సూచనతో రాష్ట్ర ప్రభుత్వం తొక్కిసలాట ఘటన దర్యాప్తునకు సీఐడీ పోలీసులతో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. ఘటనకు కర్నాటక క్రికెట్ సమాఖ్య, ఆర్సీబీ ప్రతినిధులను బాధ్యులుగా పేర్కొంటూ వెంటనే అరెస్టు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలోనే తాజాగా అరెస్టులు చోటుచేసుకుంటున్నాయి.



# మోగ్లీ 2025 15 రోజుల భారీ క్లైమాక్స్ యాక్షన్ షెడ్యూల్ పూర్తి

తన తొలి చిత్రం బబుల్ గమ్‌లో తన అద్భుతమైన నటనతో అలరించిన యంగ్ హీరో రోషన్ కనకాల ప్రస్తుతం 'మోగ్లీ 2025'లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి నేషనల్ అవార్డ్ విన్నింగ్ 'కలర్ ఫోటో' డైరెక్టర్ సందీప్ రాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై విజనరీ ప్రొడ్యూసర్ టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్నారు.

ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా మేకర్స్ మారేడుమిల్లిలో బిగ్ క్లైమాక్స్ యాక్షన్ షెడ్యూల్ పూర్తి చేశారు. 15 రోజుల పాటు జరిగిన ఈ షెడ్యూల్ లో మ్యాసీవ్ యాక్షన్ సీక్వెన్సలని షూట్ చేశారు. ఈ క్లైమాక్స్ సీక్వెన్స్ లో రోషన్ కనకాల చాలా రిస్క్ తీసుకుని యాక్షన్ స్టంట్స్ ని పెర్ఫార్మ్ చేశారు. ఈ సీన్స్ సినిమాలో మేజర్ హైలెట్ గా వుండబోతున్నాయి. మారేడుమిల్లిలో మూడో షెడ్యూల్ పూర్తి చేశారు. ఇంకొక్క షెడ్యూల్ తో సినిమా షూటింగ్ మొత్తం పూర్తవుతుంది. ఈ నెలలోనే టీజర్ రిలీజ్ చేయబోతున్నారు. ఈ సినిమాలో విజువల్స్, యాక్షన్ హైలెట్ గా ఉండబోతున్నాయి. ఈ సినిమాలో మ్యూజిక్ కి చాలా ఇంపార్టెన్స్ ఉంది. 'మోగ్లీ' ఆల్బమ్, బ్యాగ్రౌండ్ స్కోర్ అవుట్ స్టాండింగ్ గా ఉండబోతుంది. ఆడియన్స్ కి చాలా కొత్త ఎక్స్ పీరియన్స్ ఇవ్వబోతోంది. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా గ్లింప్స్ కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ గ్లింప్స్ రోషన్‌ను హై-ఆక్టేన్ యాక్షన్ అవతార్‌లో ప్రజెంట్ చేసింది. ఈ చిత్రంతో సాక్షి సాగర్ మడోల్కర్ హీరోయిన్ గా అరంగేట్రం చేస్తున్నారు. ఈ చిత్రానికి రామ మారుతి ఎం సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు. కాల భైరవ సంగీతం అందిస్తున్నారు.



## బోల్డ్ లుక్‌లో ఫరియా అబ్దుల్లా

టాలీవుడ్‌లో తనదైన నటనతో గుర్తింపు తెచ్చుకున్న ఫరియా అబ్దుల్లా ప్రస్తుతం గ్లామర్ వేదికపై హవా కొనసాగిస్తోంది. తాజాగా ఆమె పోస్ట్ చేసిన బ్లాక్ అవుట్‌ఫిట్ ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. కేవలం కొన్ని గంటల్లోనే లక్షల మంది వీక్షించిన ఈ ఫోటోలు అభిమానుల మనసు దోచుకుంటున్నాయి. థర్స్‌డే స్పెషల్‌గా తీసిన ఈ ఫోటోషూట్‌లో ఫరియా వేసుకున్న బ్లాక్ డ్రెస్, లాంగ్ బూట్స్ స్టైలిష్ అవతారాన్ని ఆవిష్కరించాయి. ఈ పిక్స్‌లో ఆమె హుందాతనంతో పాటు గ్లామర్ ఫుల్ కూడా కనిపిస్తోంది. ఫోటోలు ఎంత ఫోకస్ అయితే, వాటి బ్యాక్‌డ్రాప్ అంత ఇంట్రస్టింగ్. ఓ గోడకట్టే స్టోరేజీ సెట్టింగ్‌లో బ్లాక్ డ్రస్సులో మెరిసిన ఫరియా, మేకప్ స్టైల్ నుంచి పోజింగ్ వరకు అన్నీ స్పెషల్‌గా కనిపించాయి. క్రేజీగా ఆమె పెట్టిన క్యాప్షన్ కూడా ఫ్రెండ్లీ టోన్‌తో ఉండటంతో, కామెంట్స్ సెక్షన్‌లో అభిమానులు బోలెడంత స్పందిస్తున్నారు. ఫరియా కెరీర్ విషయానికి వస్తే, మొదట జాతి రత్నాలు సినిమా ద్వారా పరిచయమై తొలి సినిమాతోనే బ్లాక్‌బస్టర్ అందుకున్న ఆమెకు ఫాలోయింగ్ పెరిగింది. ఆ తర్వాత 'లైక్, షేర్ %౭% సబ్స్క్రైబ్', 'రావణాసుర' లాంటి సినిమాల్లో నటించి తనను తాను నటిగా నిరూపించుకుంది. ఈ మధ్యకాలంలో వెబ్ ప్రాజెక్ట్స్‌లోనూ కనిపించిన ఫరియా, ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు సంపాదించుకుంటోంది. పర్‌ఫార్మెన్స్‌తో పాటు స్టైలిష్ లుక్స్‌తో ఫాషన్ ఐకాన్‌గా మారుతున్న ఆమె వరుసగా గ్లామరస్ ఫోటోషూట్లతో సోషల్ మీడియాలో అగ్రస్థానంలో నిలుస్తోంది. ఫరియా స్టైల్ స్టేట్‌మెంట్ ప్రస్తుతం ఫ్యాషన్ ఫీల్డ్‌లోనూ చర్చనీయాంశంగా మారింది. ఈ ఫోటోల్లో ఆమె వేసుకున్న బ్లాక్ డ్రెస్, మ్యాచింగ్ బూట్స్ మరియు యూనిక్ హెయిర్ స్టైల్ వల్ల ఆమె లుక్‌కు అదనపు ఆకర్షణగా మారింది. ప్రత్యేకంగా చెబితే, ట్రెడిషనల్, వెస్ట్రన్ స్టైల్స్ మిక్స్‌తో తనదైన శైలిని చూపించగలుగుతున్న అరుదైన తారగా ఫరియా నిలుస్తోంది.

## 'డకాయిట్' జూన్ 8 నుంచి క్రూషియల్ షెడ్యూల్ ప్రారంభం

అడివి శేష్ హైలీ యాంటిసిపేటెడ్ పాన్-ఇండియన్ థ్రిల్లర్ 'డకాయిట్. మృణాల్ ఠాకూర్ హీరోయిన్ గా నటిస్తున్నారు. ఇటీవలే విడుదలైన ఫైర్ గ్లింప్స్ ఇంటెన్స్ యాక్షన్, స్టైలిష్ విజువల్స్ తో అదిరిపోయింది. నేషనల్ వైడ్‌గా సెన్సేషన్ క్రియేట్ చేసింది. విజువల్ గా ఫైర్ గ్లింప్స్ కొత్త బెంచ్‌మార్క్‌ను సెట్ చేసింది. ప్రస్తుతం ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. తాజాగా అడివి శేష్ డకాయిట్ కోసం డబ్బింగ్ టెస్ట్ పూర్తి చేశారు. దీనికి సంబంధించిన ఫోటోని సోషల్ మీడియాలో షేర్ చేశారు. అలాగే టీం జూన్ 8 నుంచి క్రూషియల్ షూటింగ్ షెడ్యూల్ ని ప్రారంభించనున్నారు. ఈ షెడ్యూల్ లో కీలక సన్నివేశాలని చిత్రీకరించనున్నారు.



ఈ చిత్రానికి షానియల్ డియో దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని సుప్రియా యార్లగడ్డ నిర్మాతగా, అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సునీల్ నారంగ్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రం ఈ క్రిస్మస్, డిసెంబర్ 25న గ్రాండ్ థియేట్రికల్ విడుదల కానుంది. ఈ హాలిడే బాక్సాఫీస్ ను షేక్ చేస్తోందని చెప్పడం ఎలాంటి సందేహం లేదు. శేష్‌కు ఇది తొలి హాలిడే రిలీజ్ కావడం విశేషం.

## ముసుగు వెనకున్న 'మిత్ర మండలి'

బన్నీ వాస్ సమర్పణలో సప్త అశ్వ మీడియా వర్క్స్, వైరా ఎంటర్‌టైన్మెంట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న నూతన చిత్రం నుంచి ఇటీవల ప్రీ లుక్ విడుదలైంది. ముసుగు అవతారాలలో ఉన్న నటులు ఎవరో తెలుసుకోవాలనే ఆసక్తి అందరిలో కలిగింది. దీని గురించి సామాజిక మాధ్యమాల్లో కూడా తెగ చర్చ జరిగింది. తాజాగా ఈ చిత్రం నుంచి టైటిల్ తో కూడిన ఫస్ట్ లుక్ ను విడుదల చేశారు నిర్మాతలు.



ఈ చిత్రానికి "మిత్ర మండలి" అనే ఆసక్తికర టైటిల్ ను ఖరారు చేశారు. టైటిల్ తో పాటు, అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఫస్ట్ లుక్ పోస్టర్ కూడా విడుదలైంది. ఫస్ట్ లుక్ అందరి అంచనాలను అందుకునేలా కట్టిపడేసేలా ఉంది. ఈ పోస్టర్ నీలిరంగు ముసుగుల వెనుక ఉన్న గ్యాంగ్ ను పరిచయం చేసింది. ప్రియదర్శి, రాగ్ మయూర్, విష్ణు ఓయ్, ప్రసాద్ బెహరా ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. అపరిమిత వినోదాన్ని అందించడానికి ఈ గ్యాంగ్ సిద్ధమవుతోంది.

సోషల్ మీడియా సంచలనం నిహారిక ఎన్.ఎం. "మిత్ర మండలి" చిత్రంతో తెలుగులోకి అరంగేట్రం చేస్తుండటం విశేషం. సోషల్ మీడియా ద్వారా వివిధ భాషల ప్రేక్షకులకు చేరువైన నిహారిక.. ఇటీవల 'మిషన్ ఇంపాజిబుల్ – ది ఫైనల్ రెకనింగ్' కోసం టామ్ క్రూజ్‌తో కలిసి పనిచేసి వార్తల్లో నిలిచారు.

అద్భుతమైన నటన, కామిక్ టైమింగ్, భిన్నమైన పాత్రల ఎంపికతో ప్రియదర్శి తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆయనకు 'మ్యాడ్' ఫేమ్ విష్ణు ఓయ్, రాగ్ మయూర్, ప్రసాద్ బెహరా వంటి ప్రతిభగల నటులు తోడయ్యారు. ఈ నలుగురు కలిసి 'మిత్ర మండలి'తో అద్భుతమైన వినోదాన్ని అందిస్తారు అనడంలో సందేహం లేదు.




# వీరమల్లు మళ్లీ వాయిదా

ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రియులు అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాలలో 'హరి హర వీర మల్లు' ఒకటి. ఈ చిత్ర విడుదల గురించి జరుగుతున్న ప్రచారాలు, పెరుగుతున్న ఊహాగానాలు నేపథ్యంలో నిర్మాతలు అధికారిక ప్రకటన విడుదల చేశారు. "అచంచలమైన ఓపిక మరియు నమ్మకంతో 'హరి హర వీరమల్లు' సినిమాకు తోడుగా నిలిచిన అభిమానులు, శ్రేయోభిలాషులు మరియు సినీ ప్రేమికులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు.

గతంలో ప్రకటించిన జూన్ 12వ తేదీకి చిత్రాన్ని మీ ముందుకు తీసుకురావడానికి అవిశ్రాంత ప్రయత్నాలు చేస్తున్నాము. అయినప్పటికీ ఆ తేదీకి చిత్రాన్ని థియేటర్లలోకి తీసుకురాలేకపోతున్నామని తెలియజేస్తున్నాము. కష్టమైనయినప్పటికీ తప్పనిసరి పరిస్థితుల్లో ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చింది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ గారి యొక్క ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని మరింత గొప్పగా మలచాలనేదే మా ప్రయత్నం. ప్రతి ఫ్రేమ్ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ, అద్భుతమైన చిత్రంగా మలిచే ప్రయత్నంలో నిమగ్నమై ఉన్నాము. అందుకే మేము మరి కొంత సమయం తీసుకుంటున్నాము. మీ ఎదురుచూపులకు బహుమతిగా గొప్ప చిత్రాన్ని అందిస్తామని హామీ ఇస్తున్నాము."

మరోవైపు, సామాజిక మాధ్యమాల్లో 'హరి హర వీరమల్లు' చిత్రం గురించి తప్పుడు వార్తలు ప్రచారమవ్వడం మేము గమనించాము. చాలామంది తమకు తోచినది రాసేస్తున్నారు. ధృవీకరించని వార్తలను నమ్మవద్దని, వాటిని వ్యాప్తి చేయవద్దని మేము ప్రతి ఒక్కరినీ కోరుతున్నాము. దయచేసి మా అధికారిక హ్యాండిల్స్ ద్వారా మాత్రమే సినిమాకి సంబంధించిన అప్డేట్ల కోసం వేచి ఉండండి. అప్పటి వరకు, ఎటువంటి ప్రచారాలను నిజమని భావించకండి. 'హరి హర వీరమల్లు' చిత్రం ఒక అద్భుతమైన ప్రయాణం. వందలాది మంది కళాకారులు, సాంకేతిక నిపుణులు కలిసి వెండితెరపై అద్భుతాన్ని సృష్టించడానికి 24 గంటలూ తమ శక్తికి మించి కృషి చేస్తున్నారు. ఈ ఆలస్యం మన సహనాన్ని పరీక్షించవచ్చు. కానీ, అంతకంటే గొప్పది ఏదో రూపుదిద్దుకుంటుందని కూడా ఇది సూచిస్తుంది.



## మధురమైన రొమాన్స్‌తో విడుదలకు జోరుగా హుషారుగా షికారు పోదమ

క్రేజీ యువ కథానాయకుడు సంతోష్ శోభన్, అందాల భామ ,ఫల్గుణి ఖన్నా జంటగా జి .సుభాష్ చంద్ర దర్శకత్వంలో రూపొందిన చిత్రం "జోరుగా హుషారుగా షికారు పోదమ ". తొలికాపీతో సహా అన్ని కార్యక్రమాలనుపూర్తి చేసుకున్న ఈ చిత్రం విడుదలకు సిద్ధమైందని త్రిపుర క్రియేషన్స్ అధినేత చిత్రం ,వరల్డ్ నెగటివ్ హక్కుదారుడు మురళీకృష్ణ వంకాయలపాటి తెలిపారు. ఇంకా మాట్లాడుతూ, "ఇది మధురమైన రొమాంటిక్ కామెడీగా సాగుతుంది. ఇంకా చెప్పాలంటే...లైట్ హార్టెడ్ ట్రావెల్ మ్యూజికల్ లవ్ స్టోరీ. చూస్తున్నంత సేపు హాయిగా నవ్వుకుంటుంది. ఇండియా మొత్తం చుట్టి వచ్చినట్టుగా ఉంటుంది.. సంతోష్ శోభన్ కు కెరీర్ పరంగా మరింత మంచి పేరు తెచ్చిపెడుతుంది. కనువిందు చేసే సినిమాటోగ్రఫీ, వీనులవిందైన సంగీతం చిత్రానికి ఓ ఆకర్షణగా నిలుస్తాయి. త్వరలోనే చిత్రాన్ని విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం" అని చెప్పారు.

## "కలివి వనం" టీజర్ లాంచ్

వృక్షో రక్షతి రక్షితః అన్నారు పెద్దలు. ఇలాంటి మంచి సందేశాన్నిస్తూ వనాలను సంరక్షించుకోవాలనే నేపథ్యంతో పూర్తి తెలంగాణ పల్లెటూరి బ్యాక్ డ్రాప్ లో చిత్రీకరించిన అరుదైన సినిమా కలివి వనం. ఈ చిత్రంలో రఘుబాబు, సమ్మెట గాంధీ, విజయలక్ష్మి, బిత్తిరి సత్తి, బలగం సత్యనారాయణ, మహేంద్ర నాథ్, సతీష్ శ్రీ చరణ్, అశోక్ తదితరులు కీలకపాత్రలు పోషించారు. హీరోయిన్ గా నాగదుర్గ పరిచయమవుతోంది. కలివి వనం సినిమాను ఏఆర్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై రాజ్ నరేంద్ర రచనా దర్శకత్వంలో మల్లికార్జున్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి లు నిర్మించారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న చిత్ర టీజర్‌ను హైదరాబాద్‌లో విడుదల చేశారు..



ఈ కార్యక్రమానికి మీడియా మిత్రులు జర్నలిస్ట్ టీ.యఫ్.జె.ఏ. ప్రెసిడెంట్ లక్ష్మి నారాయణ, జర్నలిస్ట్ టీ.యఫ్.జె.ఏ. వైస్ ప్రెసిడెంట్ వై. జె రాంబాబు , గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డు జ్యూరీ మెంబెర్ లక్ష్మి నారాయణ, సినీజోష్ సీఈఓ రాంబాబు, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ రాఘవ, దుష్చర్ల సత్యనారాయణల చేతుల మీదుగా చిత్ర టీజర్ ను గ్రాండ్ గా విడుదల చేశారు. అనంతరం దుష్చర్ల సత్యనారాయణ మాట్లాడుతూ – పంచభూతాల్లాగే చెట్టు కూడా ప్రకృతి మాత. పంచభూతాలతో పాట ఆ చెట్టు తల్లి ఆశీస్సులు ఈ చిత్రానికి ఉండాలి. వనాలు బాగుంటే జనాలు బాగుంటారు. నాకు కూడా చెట్లంటే ఇష్టం. అభివృద్ధి పేరుతో చెట్లను నరకడం అన్యాయం. "కలివి వనం" చిత్రంతో పర్యావరణం గురించి మంచి సందేశం ఇచ్చారు. ఈ సినిమా మన సమాజానికి ఒక మార్గం వేయాలి, పర్యావరణ రక్షణ గురించి మన ప్రజల్లో ఆలోచన రేకెత్తించాలి అన్నారు.

నటుడు బలగం సత్యనారాయణ మాట్లాడుతూ – సామాజిక స్పృహతో చేసిన సినిమా "కలివి వనం". బలగం చిత్రంతో నాకు ఎంత పేరొచ్చిందో ఈ చిత్రానికి కూడా అలాంటి గుర్తింపే వస్తుందని ఆశిస్తున్నా. సినిమాలో నటించేప్పుడు మా డైరెక్టర్ గారు తనకు కావాల్సిన ఔట్ పుట్ వచ్చేవరకు పనిచేయించారు అన్నారు.

PUBLISHED BY G.KALPANA AND PRINTED AT YAGNA PRINTERS AND PUBLICATIONS, H.NO 18-105/4, OPP HANUMANPET, MALKAJGIRI(M)MEDCHAL- 500047, MEDCHAL MALKAJGIRI DISTRICT, TELANGANA PUBLISHED FROM H.NO02-66/254, MALLAREDDY NAGAR PHASE 1, GAJULARAMARAM, QUTHBULLAPUR, MEDCHAL-500055, DISTRICT MALKAJGIRI, TELANGANA, EDITOR : G.DAYAKAR REDDY , RNI :TELTEL/2022/83927, PHONE NUMBER 9908293393,040-45046154